


AKANDA BHOOMI

RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య

సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 118 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, శనివారం 07-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## అమెరికా దివాళా తీయడం ఖాయం.. ట్రంప్‌పై మస్క్ విమర్శలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ప్రభుత్వంపై అపరకుబేరుడు, మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ(డోజ్)-చీఫ్, టెస్లా కంపెనీ అధినేత ఎలాన్ మస్క్ షాకింగ్ కామెంట్లు చేశారు.



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ప్రభుత్వంపై అపరకుబేరుడు, మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ(డోజ్)చీఫ్, టెస్లా కంపెనీ అధినేత ఎలాన్ మస్క్ షాకింగ్ కామెంట్లు చేశారు. మిగతా 2లో

## అరుణాచల్ ప్రదేశ్ లో వర్షాలు.. 12 మంది మృతి

ఈశాన్య రాష్ట్రాలను వర్షాలు కుదిపేస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లో వరద పరిస్థితి భయంకరంగానే ఉంది.



ఈశాన్య రాష్ట్రాలను వర్షాలు కుదిపేస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లో వరద పరిస్థితి భయంకరంగానే ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అరుణాచల్ లో కొండచరియలు విరిగిపడ్డాయి.వరదల వల్ల 23 జిల్లాల్లో 3,000 మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారని అధికారులు తెలిపారు. మిగతా 2లో

## ఆ విషయంలో జగన్‌కు మద్దతుగా ఉంటాం



- వాళ్లు చిన్న పిల్లకాయలా... మరి నువ్వు కూడా చిన్నపిల్లాడివేనా జగన్ రెడ్డీ?
- జగన్‌పై ఆనం వెంకటరమణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజం
- గంజాయి, రేవ్ కేసుల నిందితులను చిన్నపిల్లలనడంపై మండిపాటు
- చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదన్న ఆనం
- 31 కేసుల్లో వాయిదాలు తీసుకుంటున్నారని జగన్‌పై ఆరోపణ
- లీగల్ ఫీజుల కోసమే రూ.6,904 కోట్లు ఖర్చు చేశారని విమర్శ మిగతా 2లో

## అమరావతిలో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాధించలేని భారీ పెట్టుబడులను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కేవలం 11 నెలల స్వల్ప వ్యవధిలోనే రాష్ట్రానికి తీసుకువచ్చిందని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, ఉపాధి కల్పన మంత్రుల కమిటీ ఛైర్మన్ నారా లోకేశ్ అన్నారు.

ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో, 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంపై ఏర్పాటు చేసిన మంత్రులు, ఉన్నతాధికారుల కమిటీ సమావేశానికి ఆయన ని అధ్యక్షత వహించి మాట్లాడారు.

రాష్ట్రానికి కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించేందుకు యువతకు పెద్ద ఎత్తున నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకోసం ఒక సమగ్ర స్కిల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని మంత్రి లోకేశ్ అన్నారు.

జీసీసీఐ సహకారంతో అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని, దీని ద్వారా కూడా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.

**మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఉపాధి కల్పన మంత్రుల కమిటీ సమావేశం**

**11 నెలల్లో 9.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్న లోకేశ్**

**ఈ ప్రాజెక్టుల ద్వారా 8.5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం అని వెల్లడి**



గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాధించలేని భారీ పెట్టుబడులను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కేవలం 11 నెలల స్వల్ప వ్యవధిలోనే రాష్ట్రానికి తీసుకువచ్చిందని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, ఉపాధి కల్పన మంత్రుల కమిటీ ఛైర్మన్ నారా లోకేశ్ అన్నారు. ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో, 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంపై ఏర్పాటు చేసిన మంత్రులు, ఉన్నతాధికారుల కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.రాష్ట్రానికి కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన మానవ మిగతా 2లో

## నాపై తప్పుడు కేసు నమోదు చేశారు.. ఆ సీఐని వదిలి పెట్టను..!

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మోసపూరితంగా ఉందని.. అందుకే వెన్నుపోటు దినం నిర్వహించామని మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. వైసీపీ వెన్నుపోటు దినం కార్యక్రమానికి జనం నుంచి అద్భుతమైన స్పందన లభించిందన్నారు. వెన్నుపోటు దినం కార్యక్రమం అడ్డుకునేందుకు పోలీసులతో ప్రయత్నించారని.. ఏడాదిగా వైసీపీ నాయకులు, కార్యకర్తలపై వందలాది తప్పుడు కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు.



కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మోసపూరితంగా ఉందని.. అందుకే వెన్నుపోటు దినం నిర్వహించామని మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. వైసీపీ వెన్నుపోటు దినం కార్యక్రమానికి జనం నుంచి అద్భుతమైన మిగతా 2లో

## మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఊరట



- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి పోలీసు కస్టడీ
- అక్రమ మైనింగ్ కేసులో నెల్లూరు జిల్లా కోర్టు ఆదేశం
- న్యాయవాదుల సమక్షంలోనే విచారణ జరపాలని స్పష్టం
- ఆదివారం సాయంత్రం 5 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపరచాలి
- ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కాకాణి మిగతా 2లో

## బహుశా ఆయనకు ఉన్నంత అర్హత నాకు లేదేమో!

**అమరావతిలోని అనంతవరంలో కార్యక్రమం**

సీఎం చంద్రబాబుతో పాటు హాజరైన పవన్ కల్యాణ్

పర్యావరణ పరిరక్షణే ధ్యేయమని ఉద్ఘాటన

వచ్చే ఏడాదిలోగా కోటి మొక్కలు నాటుతానని ప్రతిజ్ఞ



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు అమరావతి ప్రాంతంలోని మిగతా 2లో

## పార్టీ పరిశీలకులు గ్రామాలకు వెళ్లాలి

**రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్**


కార్యకర్తలకు భరోసా కల్పించాలి.. వారి సమస్యలను పరిష్కరించాలి

పార్టీ కమిటీల నియామకాలను పూర్తి చేయాలి

పీసీసీ పరిశీలకులతో మీనాక్షి సమావేశం

జై భీమ్.. జై బాపూ కార్యక్రమంపై నేతలకు ప్రశంసలు

హాజరైన పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్



హైదరాబాద్: పార్టీ పరిశీలకులుగా నియమితులైన నేతలందరూ గ్రామాలకు వెళ్లాలని, కార్యకర్తలకు భరోసా కల్పించే దిశలో తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని సూచించారు. మిగతా 2లో

## అమ్మ పేరుతో మొక్క నాటండి




- వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.
- ఇందులో భాగంగా భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపాడాలని పిలుపునిచ్చారు.

## రాజన్న దేవాలయంలో కోడెల మరణం తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం

ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్ సీఎం రేవంత్ రెడ్డి అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు.

నిన్న జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ బౌన్సర్లు, పోలీసులు రైతులపై విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపణలు వచ్చాయి.

ఈ ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు.

బీద రైతుల కడుపు కొట్టి బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెట్టడం ముఖ్యమంత్రికి అలవాటుగా మారిపోయిందని ఆరోపించారు.

పాలమూరు బిడ్డను అని పదేపదే చెప్పుకునే సీఎం తన జిల్లాలోనే ఘటన జరిగి 24 గంటలు అవుతున్నా స్పందించరా? అని ప్రశ్నించారు.

పోలీసులు 12 గ్రామాల రైతులను కొట్టి, 40 మందిపై కేసులు పెట్టి, 12 మంది రిమాండ్ కి పంపించడం దుర్మార్గమన్నారు

రైతులను కొట్టించిన ఇథనాల్ ఫ్యాక్టరీ యజమానిపై కానీ, బౌన్సర్లపై కానీ ఎందుకు కేసులు పెటలేదో చెప్పాలని ప్రశ్నించారు.


**బడా బాబుల కోసం బీద రైతుల కడుపు కొడుతారా..?**

**ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్..**

ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్ సీఎం రేవంత్ రెడ్డి అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు.నిన్న జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ బౌన్సర్లు, పోలీసులు రైతులపై విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. బీద రైతుల మిగతా 2లో



## త్వరలోనే బాలికా రక్షక టీం



- మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.
- రెండు రోజుల పాటు జరిగిన మేధో మథన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు.

హైదరాబాద్ : మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మథన సదస్సు మిగతా 2లో

## అమెరికా దివాళా తీయడం ఖాయం.. ట్రంప్‌పై మస్క్ విమర్శలు

అమెరికా ద్రవ్యలోటు 2.5 బిలియన్ డాలర్లకు చేరుతుంది. ఇలాగే కొనసాగితే అమెరికా దివాళా తీయడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న వరుస నిర్ణయాలను విభేదించిన ఎలాన్ మస్క్‌కు డోజ్ నుంచి బయటకు వచ్చారు. అయితే, తొలిసారి ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్ని విభేదించారు. ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ట్రంప్ 'బిగ్ బ్యూటిఫుల్ బిల్'పై తీవ్రంగా మండిపడ్డారు బిగ్,బ్యూటిఫుల్' అంటూ ట్రంప్ చెబుతున్న బిల్లు గొప్పగా ఏమీ లేదన్నారు. ఈ బిల్లు వల్ల త్వరలోనే ట్రంప్ ప్రభుత్వం దివాళా తీస్తుందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఈ భారీ, దారుణమైన కాంగ్రెస్ వ్యయ బిల్లు అసహ్యకరమైనది. దీనికి ఓటు వేసిన వారు సిగ్గు పడాలి. మీరు తప్పు చేశారని మీకు తెలుసు' అని పేర్కొన్నారు.

ట్రంప్ నిర్ణయం మారదు

అయితే, వైట్ హౌస్ మాత్రం దీనిపై పెద్దగా స్పందించలేదు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలైన్ లెవిట్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై మస్క్ నిర్ణయం ఏంటో ట్రంప్‌కు తెలుసు. అయినప్పటికీ అధ్యక్షుడి అభిప్రాయాన్ని మార్చలేదు. ఇది ఒక బిగ్ బ్యూటిఫుల్ బిల్ ఆయన దానిని కాపాడుతున్నారు' చెప్పారు.గతంలో ఇదే బిల్లును విమర్శిస్తూ మస్క్ స్పందించారు. ఈ బిల్లు ఇప్పటికే భారీగా ఉన్న లోటు బడ్జెట్ 2.5 ట్రిలియన్‌కు పెంచుతుంది. అమెరికన్ కాంగ్రెస్ దేశాన్ని దివాళా తీసే దిశగా ప్రయత్నాలు తీసుకుంటుందన్నారు.

## అరుణాచల్ ప్రదేశ్ లో వర్షాలు.. 12 మంది మృతి

కొండచరియలు విరిగిపడటం, వరదల కారణంగా కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. మరో ఇద్దరు గల్లంతయ్యారని.. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అరుణాచల్ స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నివేదిక తెలిపింది.చాంగ్లాంగ్ జిల్లా అత్యంత ప్రభావిత జిల్లా అని అధికారులు తెలిపారు. ఆ జిల్లాలోని ఆరు గ్రామాలు మునిగిపోయాయని.. 2,231 మంది నిరాశ్రయులయ్యారని పేర్కొన్నారు. ఆకస్మిక వరదల వల్ల ట్రాన్స్-అరుణాచల్ హైవేలోని మకాంటాంగ్ వంతెన ధ్వంసమయ్యింది.మియావో, బోర్దుమ్సా మధ్య రోడ్డు కనెక్టివిటీ తెగిపోయింది. మియావో సబ్ డివిజన్‌లోని అనేక ప్రాంతాలు నీట మునిగాయి. పశువులు, ఉద్యానవన ఆస్తుల్లో గణనీయమైన నష్టాలు సంభవించాయని అధికారులు తెలిపారు. చాంగ్లాండ్‌లోని నోవా-దెహింగ్ నదికి సమీపంలో ఉన్న జుప్రా, రివర్ కేఫ్ వంటి ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు వరద నీటితో మునిగిపోయాయి. అరుణాచల్ వ్యాప్తంగా మొత్తం 212 ఇళ్లు దెబ్బతిన్నాయని, వెయ్యికి పైగా పశువులు చనిపోయాని పేర్కొంది.

## మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఊరట

గుంటూరు: మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఊరట లభించింది. టీడీపీ ఆఫీస్ కేసులో ఆర్కేకు సీఐడీ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసుకు సంబంధించి ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)కి గత నెల.. సీఐడీ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే.ఇప్పటి వరకు 126 మందిపై కేసులు నమోదు చేయగా.. ఆర్కేను 127వ నిందితుడిగా చేర్చారు. కూటమి సర్కార్ రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగంగానే ఆర్కేను వేధింపులకు గురిచేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమ మైనింగ్ ఆరోపణలకు సంబంధించిన కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ నెల్లూరు జిల్లా కోర్టు గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనను, ఈ కస్టడీ కాలంలో న్యాయవాదుల సమక్షంలోనే విచారించాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.నెల్లూరు జిల్లా పరిధిలోని పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఈ కేసు నమోదైంది. క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తవ్వడం, చట్టవిరుద్ధంగా రవాణా చేయడం, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలను వినియోగించడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. అంతేకాకుండా, ఈ అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలని చూసిన గిరిజనులను బెదిరించినట్లు కూడా ఆయనపై అభియోగాలున్నాయి. ఈ కేసులో కాకాణి నాలుగో నిందితుడిగా (ఏ4) ఉన్నారు.పోలీసుల కస్టడీ ముగిసిన అనంతరం, కాకాణి గోవర్ధన్‌రెడ్డిని తిరిగి ఆదివారం సాయంత్రం 5 గంటలకు కోర్టు ఎదుట హాజరుపరచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆయనను విచారించనున్నారు.

## ఆ విషయంలో జగన్‌కు మద్దతుగా ఉంటాం

ముగ్గురు రౌడీ షీటర్లను పోలీసులు రోడ్డుపై కొడితే జగన్ చంద్రబాబును కూడా కొట్టాలని అంటున్నాడని టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబువాళ్లలా లేనందుకు కొట్టాలా అని ఆనం ప్రశ్నించారు. 31 కేసులు ఉన్న జగన్‌ను ఇప్పుడు దేనితో కొట్టాలని మండిపడ్డారు. 7 ఈడీ కేసులు, 11 సీబీఐ కేసులు ఉన్న జగన్‌ను చెప్పుతో కొట్టాలా అంటూ ఓ రేంజ్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు.3452 సార్లు కోర్టులో వాయిదాలు తెచ్చుకున్న ఏకైక హాఫ్ టికెట్ జగన్ అంటూ ఫైర్ అయ్యారు. అది ప్రపంచ రికార్డు అని అన్నారు. జగన్ మగాడు అయితే కోర్టుకు వెళ్లి ఎలాంటి వాయిదాలు అడగకుండా తన కేసుల తీర్పు ఇవ్వాలని అడగాలన్నారు. కేవలం ఆరు నెలల్లోనే అన్ని కేసుల్లో తీర్పు ఇవ్వాలని కోరాలన్నారు. కూటమి ప్రభుత్వం ఈ విషయంలో జగన్‌కు మద్దతుగా ఉంటుందని చెప్పారు. మగాడివైతే రా అంటూ మాజీ సీఎంకు సవాల్ విసిరారు.మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఇవాళ నిర్వహించిన మీడియా సమావేశంలో ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గంజాయి, పోలీసులపై హత్యాయత్నం, మహిళలపై అత్యాచారాలు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని జగన్ 'చిన్న పిల్లకాయలు'గా అభివర్ణించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "గంజాయి, హత్యాయత్నాలు, రేపులు చేసేవారు చిన్న పిల్లకాయలైతే, మరి నువ్వు కూడా చిన్నపిల్లవాడివేనా జగన్ రెడ్డీ?" అని ఆనం సూటిగా ప్రశ్నించారు.చంద్రబాబు గురించి మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని హితవు పలికిన ఆనం, "మా అధినేతను నడిరోడ్డుపై కొట్టాలన్న నిన్ను దేనితో కొట్టాలి? 31 కేసులు పెట్టుకుని, విచారణకు హాజరుకాకుండా వాయిదాలతో తప్పించుకు తిరుగుతున్న నిన్ను చెప్పుతో కొట్టాలా?" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. జగన్ ఓటమిపాలై సంవత్సరం గడిచినా ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదని, ఎవరితో ఎవరిని పోల్చాలో కూడా తెలియడం లేదని ఎద్దేవా చేశారు. తన హయాంలోనే కొందరిపై కేసులు నమోదు చేసి, ఇప్పుడు వారిని పరామర్శించడానికి తెనాలి వెళ్లినప్పుడు ప్రజలు "సీఎం సీఎం" అనడానికి బదులు "ఛీఎమ్ ఛీఎమ్" అన్నారని, ఇది జగన్‌కు సిగ్గుచేటని అన్నారు. వైసీపీ కార్యకర్తలకు జగన్ ఎలాంటి విలువలు నేర్పుతున్నారని ఆనం ప్రశ్నించారు. "రేపులు చేయండి, దొంగతనాలు చేయండి, పోలీసులపై హత్యాయత్నాలు చేయండి, మీరు జైలుకు వెళితే నేను వచ్చి పరామర్శిస్తా అని చెబుతున్నారా?" అని నిలదీశారు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతూ పోలీసులపై విమర్శలు చేయడం సరికాదన్నారు. అంబటి రాంబాబు పోలీసులను చూసి పళ్లు కొరకడంపై స్పందిస్తూ, "పళ్లు ఊడగొడతారు జాగ్రత్త" అని హెచ్చరించారు. చంద్రబాబును రోడ్డుపై కొట్టాలన్న వ్యాఖ్యలకు జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.జగన్‌పై కేసులు నమోదై 5000 రోజులు గడిచిందని, దమ్ముంటే కోర్టుకు వెళ్లి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకున్న తర్వాతే చంద్రబాబు గురించి మాట్లాడాలని ఆనం సవాల్ విసిరారు.

## అమ్మ పేరుతో మొక్క నాటండి

ఢిల్లీ: వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లోని తన అధికారిక నివాసంలో బండి సంజయ్ మొక్కలు నాటారు. తన కార్యాలయ సిబ్బందితో కూడా మొక్కలు నాటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు బండి సంజయ్ కుమార్.వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ కుమార్ అన్నారు. అలాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగితోపాటు ప్రతీ భారతీయ పౌరుడు 'ఏక్ పేడ్ మాకే నామ్' నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, తల్లుల అనురాగానికి, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళి అవుతుందని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## త్వరలోనే బాలికా రక్షక టీం

ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు.చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు.

# అమరావతిలో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం

వనరులను అందించేందుకు యువతకు పెద్ద ఎత్తున నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకోసం ఒక సమగ్ర స్కిల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని మంత్రి లోకేశ్ అన్నారు. బీసీసీఐ సహకారంతో అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని, దీని ద్వారా కూడా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు అనుమతుల ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు, వాట్సాప్ గవర్నెన్స్‌తో అనుసంధానం చేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి 9.20 లక్షల కోట్ల రూపాయల విలువైన 78 భారీ పరిశ్రమలు, అలాగే 13,895 కోట్ల రూపాయల విలువైన 1,19,580 చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని మంత్రి లోకేశ్ వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు సుమారు 8.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు, అధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వస్తున్న ఎన్టీపీసీ, బీపీసీఎల్, రిలయన్స్, టాటా పవర్ వంటి పెద్ద సంస్థల కోసం ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ)లో పరిశ్రమల వారీగా ప్రత్యేక ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్లను (పీఎంయూ) ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమలు వాస్తవంగా ప్రారంభమయ్యే వరకు ఈ యూనిట్లు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు అవసరమైన భూమి కేటాయింపులతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి అతిపెద్ద తీరప్రాంతం ఉన్నందున పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ముఖ్యంగా బీచ్ టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విశాఖపట్నంలో ఒబెరాయ్, వరుణ్ బీచ్ శాండ్స్ వంటి ప్రఖ్యాత స్టార్ హోటళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేయడంతో పాటు, ప్రభుత్వం తరఫున విద్యుత్, నీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని చెప్పారు. రాష్ట్రంలో బీచ్ శాండ్, కోల్ గ్యాసిఫికేషన్ మైనింగ్ రంగాల్లో కొత్త పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను అన్వేషించాలని సూచించారు.చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ద్వారా ఎక్కువ మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నందున, ఆయా పరిశ్రమలకు ఆర్థిక చేయూత అందించేందుకు పీఎంఈజీపీ (ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్) పథకంతో అనుసంధానించాలని అధికారులకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికానున్న నేపథ్యంలో, ఒకవైపు కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తూనే, మరోవైపు ఇప్పటికే అంగీకరించిన ప్రాజెక్టులు త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', 'ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ' విధానాలను అమలు చేస్తున్నామని, వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే కంపెనీలతో నేరుగా సంప్రదింపులు జరపాలని మంత్రి లోకేశ్ ఉన్నతాధికారులకు సూచించారు.ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు పొంగూరు నారాయణ, కందుల దుర్గేష్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్, ఎన్ఆర్ఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించిందని, వారి వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా ను వివరించారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగులకు బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయామని భట్టి విక్రమార్క అన్నారు. ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని ఉద్యోగ సంఘాలకు వివరించారు. నేడు గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు భట్టి విక్రమార్క తెలిపారు.ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు టీజీఈ జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు, టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ ముజీబ్ తదితర ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని, అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలని , వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చి విజయవంతంగా అమలు చేస్తున్నామని వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం ద.

## రాజన్న దేవాలయంలో కోడెల మరణం తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం

కడుపు కొట్టి బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెట్టడం ముఖ్యమంత్రికి అలవాటుగా మారిపోయిందని ఆరోపించారు. పాలమూరు బిడ్డను అని పదేపదే చెప్పుకునే సీఎం తన జిల్లాలోనే ఘటన జరిగి 24 గంటలు అవుతున్నా స్పందించరా? అని ప్రశ్నించారు. పోలీసులు 12 గ్రామాల రైతులను కొట్టి, 40 మందిపై కేసులు పెట్టి, 12 మంది రిమాండ్ కి పంపించడం దుర్మార్గమన్నారు. రైతులను కొట్టించిన ఇథనాల్ ఫ్యాక్టరీ యజమానిపై కానీ, బౌన్సర్లపై కానీ ఎందుకు కేసులు పెటలేదో చెప్పాలని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినాయి? అని ప్రశ్నించారు. లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకించిన లంబాడా రైతులకు బేడీలు వేసిన ఘటనపై కేంద్ర మానవ హక్కుల సంఘం, ఎస్సీ, ఎస్టీ కమిషన్ తప్పుపట్టినా బుద్ధి రాలేదన్నారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ లో కూడా ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకించిన రైతులను కొట్టారని తెలిపారు. రియల్ ఎస్టేట్ దందాలు పెంచుకోవడానికి 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ విషయంలో కూడా రైతులపై కేసులు పెట్టారని గుర్తుకు చేశారు. తాము అధికారంలోకి వస్తే ఫార్మా సిటీ భూములు తిరిగిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి తిరిగి అదే రైతులపై కేసులు పెట్టారని ఆరోపించారు. జహీరాబాద్ న్యాలకల్ రైతులపై విచక్షణారహితంగా దాడి చేసి అక్రమ కేసులు పెట్టించారని వివరించారు. సూర్యాపేట జిల్లా చిలకలూరు గ్రామం రైతులు రుణమాఫీ కాలేదని ప్రశ్నిస్తే 42 మందిపై కేసులు పెట్టి పోలీస్ జులుం చూపించారని తెలిపారు.ధాన్యం కోతలను ప్రశ్నించినందుకు నిర్మల్ జిల్లా ఏర్వచింతలో రైతులపై కేసులు పెట్టించారని అన్నారు. రైతులకు, ప్రజలకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదు కానీ, పెద్దలకు మాత్రం భూములను కట్టబెడుతన్నావని అన్నారు. రైతులను కొట్టు.. కమీషన్లు పట్టు అనే విధంగా రేవంత్ పాలన సాగుతుందని విమర్శించారు. తెలంగాణ రైతు లోకం తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. నిన్న అరెస్ట్ చేసిన పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన 12 మంది రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.వేములవాడ రాజన్న దేవాలయంలో కోడెల మరణం తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.వారం రోజుల్లో భక్తులు సమర్పించిన కోడెలు మరణించడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయి. రోజూ కోడెలు చనిపోతున్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేకపోగా, కనీస స్పందన కూడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం కోడెలకు గడ్డిపెట్టే పరిస్థితి లేదా? ఎందుకు ఇంత నిర్లక్ష్యం. కలెక్టర్, అధికారులు, దేవాదాయ శాఖ, పశుసంవర్ధక శాఖ ఏం చేస్తున్నట్టు? అని హరీశ్‌రావు నిలదీశారు.దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ దేవస్థాన పరిస్థితి ఇలా ఉంటే ఎలా? కోడెలను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాకపోతే చెప్పండి. బీఆర్ఎస్ పార్టీకి కోడెల సంరక్షణ బాధ్యత అప్పగించండి. మీకు ప్రజలు అంటే లెక్కలేదు. దేవుళ్ళంటే లెక్కలేదు అని కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు మండిపడ్డారు.బీద రైతుల కడుపుకొట్టి, బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిపోయింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనకు నచ్చిన బడాబాబుల కోసం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ భూములను బలవంతంగా సేకరించే భాధ్యతను సీఎం భుజాన వేసుకోవడంతో రైతులపై తరచుగా ప్రైవేటు వ్యక్తులు, పోలీసులు లాఠీలు ప్రయోగిస్తున్నారు అని మండిపడ్డారు.నిన్న జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ బౌన్సర్లతో పాటు పోలీసులు కూడా రైతులపై విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషం. పాలమూరు బిడ్డను అని పదేపదే చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తన జిల్లాలోనే ఘటన జరిగి 24 గంటలు అవుతున్నా స్పందించరా? పోలీసులు 12 గ్రామాల రైతులను కొట్టి, 40 మందిపై కేసులు పెట్టి, 12 మందిని రిమాండ్‌కి పంపించడం దుర్మార్గం అని మండిపడ్డారు.రైతులను కొట్టించిన ఇథనాల్ ఫ్యాక్టరీ యజమానిపై కానీ, బౌన్సర్లపై కానీ ఎందుకు కేసులు పెటలేదో చెప్పాలని రేవంత్ సర్కారుని ప్రశ్నిస్తున్నా? కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినాయి రేవంత్ రెడ్డి? లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకించిన లంబాడా రైతులకు బేడీలు వేసిన ఘటనపై కేంద్ర మానవ హక్కుల సంఘం, ఎస్సీ, ఎస్టీ కమిషన్ తప్పుపట్టినా బుద్ధి రాలేదు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ లో కూడా ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకించిన రైతులను కొట్టారు. మీ రియల్ ఎస్టేట్ దందాలు పెంచుకోవడానికి 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ విషయంలో కూడా రైతులపై కేసులు పెట్టినవ్. మేము అధికారంలోకి వస్తే ఫార్మా సిటీ భూములు తిరిగిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి తిరిగి అదే రైతులపై కేసులు పెట్టినవ్. జహీరాబాద్ న్యాలకల్ రైతులపై విచక్షణారహితంగా దాడి చేసి అక్రమ కేసులు పెట్టించినవ్. సూర్యాపేట జిల్లా చిలకలూరు గ్రామం రైతులు రుణమాఫీ కాలేదని ప్రశ్నిస్తే 42 మందిపై కేసులు పెట్టి పోలీస్ జులుం చూపించినవ్. ధాన్యం కోతలను ప్రశ్నించినందుకు నిర్మల్ జిల్లా ఏర్వచింతలో రైతులపై కేసులు పెట్టించినవ్. ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్ రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.రైతులకు, ప్రజలకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదు కానీ, పెద్దలకు మాత్రం భూములను కట్టబెడుతవ్. రైతులను కొట్టు.. కమిషన్లు పట్టు అనే విధంగా సాగుతుంది నీ పాలన. తెలంగాణ రైతు లోకం తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదు. అరెస్ట్ చేసిన పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన 12 మంది రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నాపై తప్పుడు కేసు నమోదు చేశారు.. ఆ సీఐని వదిలి పెట్టను..!

స్పందన లభించిందన్నారు.గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వెన్నుపోటు దినం కార్యక్రమం అడ్డుకునేందుకు పోలీసులతో ప్రయత్నించారని.. ఏడాదిగా వైసీపీ నాయకులు, కార్యకర్తలపై వందలాది తప్పుడు కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులను జైళ్లకు పంపించారని.. ఏడాది పాలన పండగలా నిర్వహించాలని పిలుపునిస్తే పెద్దగా స్పందన రాలేదన్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు బుద్ధి తెచ్చుకోవాలని.. దోచుకునే బ్యాచ్ కే పండగ. చంద్రబాబు ఇప్పుడైనా తన పాలన గురించి ఆలోచించాలని సూచించారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. రెండో ఏడాది పూర్తైన సమయంలో వెన్నుపోటు2 సమయానికి జనం తిరగబడొచ్చని మాజీ మంత్రి తెలిపారు.వెన్నుపోటు దినం కార్యక్రమానికి వెళ్తున్న నన్ను పట్టాభిపురం సీఐ అడ్డుకున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సీఐకి మంత్రి లోకేష్ సపోర్ట్ చేశారని.. బెదిరించి, భయపెట్టాలని చూశారన్నారు. అనివార్య పరిస్థితుల్లో ఎదురుతిరగాల్సి వచ్చిందని వెల్లడించారు. తాను చేసిన రెండు ఫిర్యాదుల గురించి అడిగితే సీఐ దురుసుగా మాట్లాడారని ఆరోపించారు. "లోకేష్ బంధువని సీఐ పొగరు, తలబిరుసుతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నాపై కేసు నమోదు చేశారు. నాపై తప్పుడు కేసు నమోదు చేశారు. కేసులకు నేను భయపడను%ొా% డోంట్ కేర్%ొా% న్యాయస్థానంలో తేల్చుకుంటా. సీఐని వదిలిపెట్టేది లేదు. రోజులు ఎప్పుడూ ఇలాగే ఉండవు. నాపై స్పీడుగా కేసులు పెట్టి%ొా% నా ఫిర్యాదులపై కేసు నమోదు చెయ్యలేదు. రాజకీయాల్లో ఉండాలంటే కేసులు, జైలుకెళ్లడానికి భయపడకూడదు. తుని ఘటనకు సంబంధించి జీఓ ఇచ్చారు%ొా% మళ్లీ రద్దు చేశారు. సీఎం, హోంమంత్రి, మంత్రులకు తెలియకుండా జీఓ వస్తుందా? రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ తగలబెట్టిన కేసుపై ఎవరికీ తెలియకుండా జీఓ వచ్చిందంటే ఎలా చూడాలి. రాష్ట్రంలో ఏడాదిలోనే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదు. పోలీసులను అడ్డంపెట్టుకుని పరిపాలన చెయ్యడమే తప్ప మంచి పాలన చెయ్యలేవు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు పేషీలో పనిచేసిన ఇద్దరు అధికారులను అరెస్టు చేశారు. జగన్ ను మీరు అనుకున్నా అరెస్ట్ చెయ్యలేరు. రాష్ట్రంలో ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న మాస్ లీడర్ జగన్. డీజీపీకి ఇప్పటికి యాభైసార్లు ఫోన్ చేశా%ొా% కానీ ఆయన స్పందించరు. నా ఫోన్ బ్లాక్ లిస్ట్ లో పెట్టారు. న్యాయస్థానాలు తప్ప మాకు వేరే గత్యంతరం లేదు. రాష్ట్రంలో పోలీసింగ్ ఉందా. వంగవీటి రంగా హత్య తరహాలో పోలీసులు హత్య కూడా చేయిస్తారేమో.. ఇది రాబోయేకాలంలో ప్రమాదకరంగా మారొచ్చు. పోలీసులు టీడీపీ గూండాల్లా పనిచేస్తున్నారు. మంచి పోలీసులు లూప్ లైన్ లో ఉన్నారు." అని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.తనపై పోలీసులు కేసు నమోదు చేయడం, కొన్ని మీడియా సంస్థలు దీనిపై వక్రీకరించిన కథనాలు ప్రసారం చేయడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ పరిణామాల వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు.

## బహుశా ఆయనకు ఉన్నంత అర్హత నాకు లేదేమో!

అనంతవరంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషిగా వచ్చే ఏడాది ఇదే రోజు నాటికి రాష్ట్రంలో కనీసం కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన ప్రకటించారు. అడవుల్లో కార్చిచ్చులను నివారించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా పర్యావరణవేత్త కుమెర అంకారావు సేవలను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "14 ఏళ్ల వయసులో ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఒక పక్షి చనిపోవడం చూసి చలించిపోయి, మూడు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణకు అంకితమైన కుమెర అంకారావు గారి నిబద్ధత ప్రశంసనీయం. ఆయనకున్నంత అర్హత బహుశా నాకు లేదేమో అనిపిస్తుంది" అంటూ పవన్ వినమ్రంగా వ్యాఖ్యానించారు. నల్లమల అడవుల పరిరక్షణ కోసం అంకారావు చేస్తున్న కృషి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. అటువంటి వ్యక్తిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, అధికారులకు పవన్ ధన్యవాదాలు తెలియజేశారు.పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు స్ఫూర్తి అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "చెట్టు-నీరు" వంటి కార్యక్రమాల ద్వారా చంద్రబాబు పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేశారని, ఆయన మార్గదర్శకత్వంలో పర్యావరణ మంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు. "ప్రస్తుతం అటవీ, పర్యావరణ శాఖల బాధ్యతలు నా వద్ద ఉన్నాయి. వచ్చే ఏడాది ఇదే సమయానికి కోటి మొక్కలు నాటడమే కాకుండా, అడవుల్లో కార్చిచ్చులను అరికట్టి, గొర్రెలు, మేకల కాపరులకు అవగాహన కల్పించి, అడవుల నరికివేతను తగ్గించి, అప్పుడు మరింత అనుభవంతో మీ ముందుకొచ్చి మాట్లాడతాను" అని పవన్ కల్యాణ్ అన్నారు.చెట్లు మన జీవితంలో ఎంత కీలకమో వివరిస్తూ, "ఒకప్పుడు ఇళ్లకు దారి చెప్పాలంటే మర్రిచెట్టునో, గోరింటాకు చెట్టునో ఆనవాలుగా చెప్పేవాళ్ళం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. చెట్లు లేని జీవితాన్ని ఊహించుకోలేం. అవి కేవలం పక్షులకే కాదు, ప్రతి ఒక్కరికీ ఆధారం" అని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం పచ్చదనం సాధించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యాన్ని చేరుకోవడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి గారు మా అందరికీ రాష్ట్రంలో 33 శాతం కాకుండా, 50 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలని లక్ష్యం నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను పర్యావరణ పరిరక్షణలో, అటవీ సంరక్షణలో, నగర వనాల్లో తలమానికంగా నిలపడానికి మనమందరం కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు.

## పార్టీ పరిశీలకులు గ్రామాలకు వెళ్లాలి

గాంధీభవన్‌లో ఆమె 'జై భీమ్.. జై బాపూ.. జై సంవిధాన్'కార్యక్రమ సమన్వయకర్తలు, పీసీసీ పరిశీలకులతో సమావేశమయ్యారు. జిల్లాల వారీగా పరిశీలకులతో భేటీ తర్వాత ఆమె వారితో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం గురించి ఆమె.. నేతలకు దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో పరిశీలకులు బాధ్యతగా పనిచేయాలని, మండల కమిటీలను ఎంపిక చేసే ప్రక్రియను సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలోని 5 గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యకర్తల్లో చైతన్యం తీసుకురావాలని, ప్రతి యూనిట్‌కు ఒకరు చొప్పున మండల కమిటీలోకి తీసుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నాయకుల్లో నామినేటెడ్ పోస్టులకు అర్హులెవరన్న దానిని గుర్తించాలని సూచించారు. జై బాపూ, జై భీమ్.. కార్యక్రమం తెలంగాణలో బాగా జరుగుతోందని, దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందున్నామని చెప్పిన ఆమె, సమన్వయకర్తలకు రాహుల్ గాంధీ పక్షాన ప్రశంసలు తెలియజేశారు.

అఖండ భూమి



# కార్పోరేట్ కంపెనీలు మతోన్మాద శక్తులు కలిసి ఈ దేశాన్ని దోచుకుని ప్రజల మధ్య విచ్ఛిన్నాన్ని తీసుకొస్తున్నారు



సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వారికి సభ్యులు ఏవి నాగేశ్వరరావు



**అమలాపురం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** స్థానిక అమలాపురం పార్టీ కార్యాలయం నందు కామ్రేడ్ ఎన్ బలరాం అధ్యక్షతన సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏవి నాగేశ్వరరావు, బి .బలరాం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడుతూ ఈ దేశాన్ని కార్పొరేట్ కంపెనీలు మతోన్మాద శక్తులు కలిపి దోచుకుని ప్రజల మధ్య విచ్చన్నాన్ని తీసుకొస్తున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు కార్పొరేట్ కంపెనీలకు ఈ దేశం సంపదని కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రతి సంవత్సరం రెండున్నర లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇస్తున్నారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన మాట్లాడే పరిస్థితి లేదని మరోపక్క కులం పేరుతో మతం పేరుతో ప్రజల మధ్య విభజన తీసుకురావడానికి మతోన్మాద శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు ఏప్రిల్ లో మధురైలో జరిగినటువంటి మహాసభల్లో ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాద శక్తులను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా భవిష్యత్తు లోపార్టీ పనిచేస్తుందని అన్నారు కార్మిక హక్కుల కాలరాస్తూ పేద బలహీన వర్గాల పైన భారాల మోపుతూ కార్పొరేట్ కంపెనీలను మోదీ అక్కున చేర్చుకుంటున్నారని వాపోయారు రాజకీయాలు చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయని వారు ఈ సందర్భంగా రాబోయే జిల్లాలో పార్టీ అభివృద్ధి కావడం కోసం ఈ సంవత్సర కాలంలో చేయాల్సినటువంటి కార్యక్రమాలను ఈ సందర్భంగా పార్టీ జిల్లా కన్వీనర్ కార్య వెంకటేశ్వరరావు ప్రవేశపెట్టారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ కే కృష్ణవేణి టి నాగ వరలక్ష్మి నాయకులు పీతల రామచంద్రరావు సిహెచ్ సూర్యప్రకాష్ రావు వి.మోహన్రావు కేశంకర్ తదితరులు పాల్గొన్నారు

# వాడివేడిగా మండల సర్వ సభ్య సమావేశం











ఉపాధి పథకం పనుల నిర్వహణపై ప్రజా ప్రతినిధులు లు ధ్వజం.

విఆర్ పి, పీల్డ్ సిబ్బందిపై సభ్యుల ఆగ్రహం

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం లో వివిధ పంచాయితీల పరిధిలో రైతులసాగు భూములతో పాటు ఇతర అభివృద్ధి పనుల నిర్వహణ లో స్థానిక ప్రజాప్రతినిధులకు కనీసం తెలియజేయక పోగా ఎక్కడ.. ఏమి అభివృద్ధి పనులను చేస్తున్నది స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలనే వారికి మర్యాద పూర్వకంగానైన తెలపటం లేదని అంతా వారిస్టామొచ్చినట్టే చేసుకుపోవటమే తప్పా! ఫొటో కాల్ అనేదే లేదంటూ పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీ లు ఉపాధి అధికార్లు పై మండిపడ్డారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండలాధ్యక్షుకు బడుగు రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సభ్యులు, అధికార్లు మధ్య వాడీవేడిగా జరిగింది. తొలుతగా ఎంపీపీ రమేష్ బాబు మండలలో వివిధ శాఖల వారీగాసమీక్షా నిర్వహించే క్రమంలో ముందుగా ఐసీడీఎస్ శాఖ తో ప్రారంభమైన ఈ సమావేశంలో సీడీ పి ఓ విజయకుమారి మాట్లాడుతూ మండలంలో కొత్తగా 61 బాత్ రూమ్స్ మంజూరు అవగా వాటిలో 25 పూర్తి చేయగా మిగిలిన నిర్మాణ దశలో ఉన్నట్టు తెలిపారు. ఒక్కొక్క బాత్ రూమ్ కు 30వేలు అయినట్టు తెలపారు. వీటి నిర్మాణాలు ఏ విధంగా జరుగుతున్నవి అనే వాటిపై మండల కమిటీ వేయాలని ఎంపీపీ ఆదేశించారు. ప్రధానంగా ఉపాధి హామీ తో గ్రామాల్లో చేపట్టే పనుల ప్రతిపాదన లో స్థానిక వి అర్పిలు, పిల్డ్ అసిస్టెంట్స్ ఆ పై అధికార్లతో సైతం స్థానిక ప్రజానిధులైన సర్పంచ్, ఎంపీటీసీ లకు ఏమాత్రం తెలపటం లేదని కనీస మర్యాద, ఫొటో కాల్ అనేదే లేదని, అసలు మేం ఉండేదేందుకని దీనిపై చెప్పాలంటూ చిడిపాలెం సర్పంచ్, ఎంపీటీసీ గంగాభవాని ఏపిఓ నీ ప్రశ్నించగా ఇదే సమస్యపై ఎంపీటీసీ బిడిజాన అప్పారావు, కొండగోకిరి సర్పంచ్ ముసిలినాయుడు, ప్రశ్నించగా సభలో అనేక మంది ఎన్ ఆర్ జిఎస్ అధికార్లు తీరు పట్ల తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. ఒకేసారి ఇదే సమస్య పై సభలో లేవనెత్తి, ప్రజాప్రతినిదులేదుకొంటున్న ఉపాధి పనుల నిర్వహణ పై ఎంపీపీ రమేష్ బాబు కలుగజేసుకుని అధికార్లు, విఆర్పిలు సభలో పాటు, స్థానిక ప్రతినిధులకు ఏ సభా మర్యాద పాటించాలని స్థానికంగా కలిసి ప్రజలకు అవసరమున్న వాటినే చేపట్రాలంటూ ఆ శాఖ అధికార్లకు, విఆర్పీలకు ఆదేశించారు. ఏ వో ఉమాదేవి మాట్లాడుతూ ఒక్కో సచివాలయానికి వంద కేజీల పచ్చిరొట్టి విత్తనాలు పంపిణీ చేయగా, మండలానికి 635 క్వింటాళ్ల వరి విత్తనాలు మంజూరు కాగా, మరో 200కావాలని ప్రతిపాదించమ్మన్నారు. హౌసింగ్ ఏ ఈ గోవింద్ మాట్లాడుతూ మండలంలో 1887 గృహాలు మంజూరు కాగా వాటిలో 520 పూర్తి చేసినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పివిటిజిలు వేగంగా పూర్తి చేసుకోవాలన్నారు. వాటర్ షెడ్ పథకంలో కోటి 14లక్షల అభివృద్ధి, వివిధ పనిముట్లు కు 623 రైతులు దరఖాస్తు చేసినట్టు శంకరావు తెలిపారు. డి టి కుమరస్వామి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొయ్యూరు, సింగవారం, రాజేంద్రపాలెం, సురేంద్రపాలెం లో 177ఇళ్ళు, దుకాణాలను తోఆగించేందుకు గుర్తించామన్నారు. ప్రత్యామ్నాయం చూపించి తొలగించాలని ఎంపీపీ రమేష్ బాబు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, పరిపాలన అధికారి బాలమురళీకృష్ణ, జిసిసి మెజెజర్ విజయకుమార్, ఎం ఈఓ (2)నాగభూషణం, వాటర్ షెడ్ అధికారి శంకరరావు, ఇరిగేషన్ మండల జె ఈ ఈ రామకృష్ణ, సీడీ పి వో విజయకుమారి, హౌసింగ్ ఏ ఈ గోవింద్, డి టి కుమారస్వామి, ఈఓపిఆర్డీఓ ప్రసాద్, ఎలక్ట్రికల్ ఏ ఈ నాగేశ్వరావు, అర్ టి సి పలు శాఖల అధికార్లు, పాల్గొన్నారు.

## ఫారం ఫండ్స్ రైతులకు 11వేల మొక్కలు పంపిణీ

ఎంపీపీ" బడుగు రమేష్ బాబు"



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలంలో ఈ ఏడాది తొలి విడతగా ఫారం పాండ్స్ నిర్మించిన రైతులు ఈ మొక్కలను పెంచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండలాధ్యక్షులు బడుగు రమేష్ బాబు అన్నారు. కొయ్యూరు మండలంలో పలు ప్రాంతాల్లో ఫారం పాండ్స్ నిర్మాణాలు చేపట్టిన పలువురు రైతులకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రమేష్ బాబు, ఎంపీడీవో జివిడి ప్రసాద్, జడ్పీటీసీ నూకరాజు, ఎంపీటీసీ అప్పారావు తదితరుల ఆధ్వర్యంలో వివిధ రకాలకు చెందిన 11 వేల మొక్కలను పంపిణీ చేశారు.ఈ ఏడాది మండలంలో జామ, కొబ్బరి, మామిడి, సపోటా, తదితర జాతి మొక్కలను ప్రభుత్వం అందించగా వీటిని ఆసక్తి కలిగిన రైతులకు పంపిణీ చేస్తున్నట్టు ఏ పి వో అప్పలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ కు అధికార్లు పాల్గొన్నారు.

## డాగ్ సేవక్ గా పని చేసిన లాజర్ ఉద్యోగ విరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం గ్రామానికి చెందిన కమిలి లాజర్ గత 40 సంవత్సరాలు పోస్టల్ డిపార్మెంట్లో డాగ్ సేవకుగా పనిచేసే ప్రజల మన్నన పొందుతూ ప్రజలకు అటు పోస్టల్ డిపార్మెంట్ లకు ఎనలేని సేవలు చేసిన లాజర్ ఉద్యోగ విరమణ చేయడం నాతవరం గ్రామానికే కాకుండా మండలంలో పలు గ్రామాలలో గల వ్యక్తులకు తీరంలోని ప్రజలు అభిప్రాయపడ్డారు లాజర్ చేసిన సేవలను కొనియాడి ఆయన పోస్టల్ డిపార్మెంట్లో పదవి విరమణ చేసిన ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజలకు సేవ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి దంపతులకు పలువురు సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కారక సత్యనారాయణ మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయ్ కుమార్ మాజీ ఎంపిటిసి బంగారు సూరిబాబు చెక్క జోగిరాజు నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లో వ నాతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు కొంద్రు మరిడియా నాని మాస్టారు వివిధ గ్రామాల నుంచి వచ్చిన పోస్టల్ డిపార్మెంట్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు అభిమానులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ జ్వరాలతో ప్రజలు ఇక్కట్లు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గత కొద్ది కాలంగా సీజనల్ వ్యాధులతో ప్రజల బాధపడుతున్న విషయం తెలిసిందే అయితే ఇప్పుడు గ్రామంలో సీజనల్ జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు . దీనితో నాతవరం ప్రాథమిక ఆరోగ్యంద్రానికి ప్రతిరోజు జ్వరాల భార్యను పాడిన వారు ఎక్కువ మంది రావడం జరుగుతుంది దీనిపై ప్రత్యేక దృష్టి సాధించి జ్వరాలు అదుపులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు వాపోతున్నారు

## ఘనంగా మొదటి రోజు శ్రీశ్రీశ్రీ కృష్ణ ఆలయం ప్రతిష్ట



**వేపాడ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని చామలాదేవి అగ్రహారం గ్రామంలో గ్రామ ప్రజలచే నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కృష్ణ ఆలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా శుక్రవారం ఉదయం 9గంటల నుండి శ్రీ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం,రక్షాబంధన, మండపారాధన,సర్వ దేవత హోమాలు దంపతులచే నిర్వహించారు.అలాగే శనివారం ఉదయం 7గంటలకు స్వామి వారి యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట,శిఖర ప్రతిష్ట,కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే మధ్యాహ్నం 12గంటల నుండి స్వామివారి సన్నిధిలో విలుపర్తి సర్పంచ్ దంపతులు శానాపతి లీలా అప్పారావు,కోటాన అర్జునరావుల ఆర్థిక సహాయంతో భారీ అన్నసమారాధన కార్యక్రమం,అలాగే ఉదయం 10గంటలకు తప్పెటగుళ్ళు,కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు, అలాగే మధ్యాహ్నం మూడు గంటల నుండి దాతల సహకారంతో ఎడ్ల పరుగు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు కోరారు.

## దుర్వాసన వెదజల్లుతున్న కోళ్ల ఫారం


నరకయాత్ర పడుతున్న ప్రయాణికులు వ్యవసాయ రైతులు



**వేపాడ జూన్ 6:** మండల కేంద్రమైన వేపాడ సమీపంలో వేపాడ నుండి వీలుపర్తి వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి ఆనుకొని ఉన్న కోళ్ల ఫారం(గుడ్లు ఫారం) దుర్వాసన వెదజల్లడంతో ఆ రహదారి గుండా ప్రయాణించే వాహనచోధకులు చుట్టుపక్కల వ్యవసాయ రైతులు,పశువుల కల్లాల పాడి రైతులు నరకయాతన పడుతున్నారు. కోళ్ల ఫారం యజమాని కోళ్ల ఫారం నుండి ఎటువంటి దుర్వాసన రాకుండా చేపట్టాల్సిన చర్యలు తీసుకోకపోవడంతో ఈ దుర్వాసన వెదజల్లు తోందని యజమానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని చుట్టుపక్కల వ్యవసాయం చేసేందుకు, పశువులను మేతకు తోలేందుకు వెళ్లలేకపోతున్నామని,వ్యవసాయ రైతులు ఆందోళన చెందుతున్నారు.అలాగే అదే ఆర్ అండ్ బి రహదారి గుండా ప్రయాణించే వాహనచోదకులు కోళ్ల ఫారం సమీపంలోకి వెళ్లేసరికి దుర్వాసనకు వాంతులు వచ్చే పరిస్థితి దాపురించిందని వాహన చోదకులు వాపోతున్నారు.ఈ విషయమై పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అంటున్నారు. ఇప్పటికైనా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పంచాయతీ అధికారులు పట్టించుకోని ఈ కోళ్ల ఫారంపై చర్యలు చేపట్టి దుర్వాసన వెదజల్ల కుండా చేయాలని కోరుతున్నారు.

## ఉగ్రవాదంపై పోరులో అమెరికా పూర్తి మద్దతు మన దేశానికే

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడి



**జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** మా వివరణ అనంతరం కొలంబియా ప్రభుత్వం సోషల్ మీడియాలో పాకిస్థాన్ లో మరణించిన వారికి సంతాపం తెలిపిన పోస్ట్ ఉపసంహరణ : ఎంపీ హరీష్ బాలయోగి ఉగ్రవాదం పై పోరులో అమెరికా సంయుక్త రాష్ట్రాల మద్దతు భారతదేశానికి ఉందని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ బాలయోగి తెలిపారు.అఖిల పక్ష బృందం ఉగ్రవాదం పై పోరులో దేశ వాణిని వినిపించేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు జేమ్స్ డేవిడ్ వాన్స్ తో భేటీలో ఈ విషయాన్ని ప్రకటించినట్లు చెప్పారు.ఆపరేషన్ సింధూర్ ను గూర్చి పూర్తిగా ప్రత్యక్షంగా వివరించడం జరిగిందన్నారు.ఎందుకు ఎదురు దాడి చేయాల్సి వచ్చిందో అక్కడి సెనేటర్స్ కు కూడా తెలిపినట్లు చెప్పారు.అమెరికా దేశ మద్దతు పూర్తిగా భారత దేశానికి ఉంటుందని డేవిడ్ వాన్స్ స్పష్టంగా తెలిపారని హరీష్ తెలిపారు.అలాగే కొలంబియా దేశం వెళ్ళినప్పుడు ఆ దేశ ప్రతినిధులకు పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి చేసిన విధానాన్ని వివరించామని పహల్గాంలో 26 మందిని ఏ విధంగా పొట్టనపెట్టుకున్నారో వివరించామన్నారు.అనంతరం ఎదురు దాడి చేయాల్సిన పరిస్థితితులను తెలిపామన్నారు.కొలంబియా దేశ ప్రభుత్వం పాకిస్థాన్ లో మరణించిన వారికి సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపిన పోస్ట్ ను ఉపసంహరించుకుందని కొలంబియా దేశం మనకు మద్దతు అని తెలియజేయడానికి ఇది ఒక ఉదాహరణ అని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పథకం పై వంట కార్మికుల శిక్షణాలి

యంపీడీవో బండారు శ్రీనివాసులు








**యర్రగొండపాలెం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని విద్యాశాఖ భవనం నందు శుక్రవారం వంట కార్మికుల శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న యంపీడీవో బండారు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధతో చాలా చక్కని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారనీ, వానిలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రధానమైనదని. అన్నారు. మధ్యాహ్న భోజన తయారీలో ఎటువంటి లోపాలు ఉండరాదనీ, ఏమైనా సమస్యలు వుంటే పాఠశాలల పునప్రారంభంలోపు పరిష్కరించుకోవాలనీ సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సమయ పాలనతో వంటలు వండి. రుచికరంగా పోషక విలువలతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు.వంట తయారీ విధానంలో కానీ, పదార్థాలు వేసే పరిమాణంలో కానీ, కూరగాయలు తదితర అంశాలతో పాటు వంట కార్మికుల గైర్హాజరు విషయాలలో ఎటువంటి సర్దుబాటు ఉండరాదని చెప్పారు. సక్రమంగా లేకపోతే శాఖపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఇంకా ఎంఈవో ఆంజనేయులు మాట్లాడారు. ఆనంతరం వంట కార్మికులకు కుకింగ్ మేళా నిర్వహించి వండిన పదార్థాలు ప్రదర్శించి, పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు ప్రధానం చేశారు. కోర్సు డైరెక్టర్ మల్లు నాయక్, సిఆర్పిలు, మండలంలోని వంట కార్మికులు పాల్గొన్నారు.

## చేకూరి నాగసాయి వెంకట హాసిని ప్రతిభా పురస్కారానికి ఎంపిక



యర్రగొండపాలెం చైతన్య హై స్కూల్ కు చెందిన చేకూరి నాగసాయి వెంకట హాసిని ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాలకు చెందిన యాజమాన్యం పురస్కారానికి ఎంపికైన హాసినిని అభినందించారు. భవిష్యత్తులో ప్రతి ఒక్క చిన్నారి హాసినిని ఆదర్శంగా తీసుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ టి. లక్ష్మీస్వరి కోరారు. పురస్కారానికి ఎంపికైన హాసినిని అభినందించారు. గతంలో సైతం చైతన్య హైస్కూల్ ద్వారా పలువురు పురస్కారాలు పొంది ఉన్నారని ప్రస్తుతం పాఠశాల టాపర్గా హాసిని నిలిచిందని ప్రతి ఒక్కరు సక్రమంగా విద్యను అభ్యసిస్తే తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా పురస్కారాలు లభిస్తాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతిభా పురస్కారాలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని పురస్కారం పొందడం అభినందనీయమన్నారు. 582 మార్కులతో హాసిని ప్రథమంగా నిలిచిందని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు తనను ఆదర్శంగా తీసుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రసాద్ పాల్గొన్నారు.

## సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా బాణాల రామయ్య



**యర్రగొండపాలెం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ సీపీఐ 4వ మహాసభ జరిగింది. నూతన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా బాణాల రామయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా దేవుండ్ల శ్రీనివాసులు, కెవి కృష్ణ గౌడ్, టిసిహెచ్ చెన్నయ్య, డి. మల్లికార్జున, పి. తిరుమలయ్య, జి. గురునాథం, ఎం. తిరుపతయ్య, ఎం. సాంబశివరావు, కె. అచ్చయ్య, ఎం. విశ్వరూపాచారి, ఆహ్వానితుగా గుంటూరు శ్రీను ఎన్నికయ్యారు.

### పలు తీర్మానాలు ఆమోదం

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2వేల కోట్లు సర్దుబాటు చేసి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. టీ5 కాలువను యర్రగొండపాలెం మండలం వీరాయిపాలెం నుండి పుల్లలచెరువు చిన్న ఖండలేరు వరకు పొడిగించాలి. మార్కాపురం కేంద్రంగా జిల్లాను ప్రకటించాలి. యర్రగొండపాలెం ప్రాంతంలో విస్తారంగా పండ్లతోటలు ఉన్నందున యర్రగొండపాలెంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. త్రిపురాంతకం చెరువును రిజర్వాయర్గా మార్చి సాగర్ జలాల నింపి పశ్చిమ ప్రాంత గ్రామాల దాహార్తిని తీర్చాలి. ముటుకుల సమ్మర్ స్టోరేజ్ని ప్రక్షాళన చేసి పుల్లలచెరువు మండలంలోని 44 గ్రామాల దాహార్తిని తీర్చాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

## గిడ్డి ఈశ్వరి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

మండల టిడిపి ప్రధాన కార్యదర్శి "తోటా దొరబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి పుట్టినరోజు ను పురస్కరించుకొని మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు ఆధ్వర్యంలో రాజేంద్రపాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్స శు క్రవారంపంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట దొరబాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే నియోజవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం ఆమెతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం మండల టిడిపి నాయకులు తో కలిసి పాడేరులో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి స్వగృహంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ ఇన్చార్జ్ పాడి వెంకటేష్ గేదెల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు

## తోరాటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు,జూన్ 6(అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చొప్పెల్ల గ్రామస్థులు తోరాటి సత్తిబాబు,వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు సత్య కిషోర్(నాని) వివాహ మహోత్సవం సందర్భంగా గురువారం వరుడు నాని ని ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో సూరపురెడ్డి సత్య,నాగిరెడ్డి వెంకటేశ్వర్రావు(బాస్),తోరాటి సురేష్,సోము పోతురాజు,సోము శ్రీనివాసు,సోము గంగాధర్,డాక్టర్ చల్లా తనయుడు సుధీర్ కుమార్,ఎలుగుబంటి సాయిబాబా,ఎంపిటీసీ పట్టాభి,తోరాటి సూర్యప్రకాష్,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన తహసిల్దార్ కు వీడ్కోలు



**తుగ్గలి జూన్ 6 అఖండ భూమి న్యూస్:** తుగ్గలి మండలం తహసిల్దార్ రమాదేవి ను మంత్రాలయం మండలం తహసిల్దార్ గా ఉన్నతాధికారులు నియమించడంతో శుక్రవారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయంలో ఆమెకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ ఉద్యోగులు మాట్లాడుతూ తహసిల్దార్ రమాదేవి చక్కగా విధులు నిర్వహించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలు ను ఎప్పుడు కప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్నలు పొందారని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ తాను దాదాపు పది నెలలు తుగ్గలి మండలంలో విధులు నిర్వహించానని, ఇక్కడ ప్రజలు ఎంతో మంచివారని ఆమె తెలిపారు. అలాగే తమ సిబ్బంది కూడా తమకు సహకారం అందించారని ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి అధికారులు ఎక్కడికి బదిలీ చేసిన అక్కడికి వెళ్లి ప్రభుత్వ ఆశయాలు నెరవేరుస్తూ, ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, సీనియర్ అసిస్టెంట్ రాముడు, మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వోలు సి. నాగేంద్ర, నవీన్ పటేల్ రెడ్డి, నాగలక్ష్మి, కాశి రంగనాథ్, స్వరూప, రంగన్న, రాజేశ్వరి, నయూమి, నాగేంద్ర, కృష్ణారెడ్డి, లక్ష్మి, తిమ్మయ్య, గోపాల్ ,రాజేశ్వరి, రహిమాన్, రంగప్ప, సచివాలయ సర్వేయర్లు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 07-06-2025

## తెలుగుబాప్టిస్ట్ చర్చి రిబ్బన్ కటింగ్ చేసిన ఎమ్మెల్యే చంద్రశేఖర్





**త్రిపురాంతకం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం పాత అన్నసముద్రం గ్రామంలో నూతన తెలుగు బాప్టిస్టు చర్చిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆళ్ల ఆంజినేయరెడ్డి,మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు...

## కాకినాడ జిల్లా కేంద్రం లో ఈ రోజు ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది




**కాకినాడ జిల్లా, జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఈ సమావేశం నికి ముఖ్య అతిదిగా కాకినాడ జిల్లా ఇంచార్జి గా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షు లు సూరిపాక వాసుదేవరావు మాదిగ, కో-ఇంచార్జి పసుపులేటి చిన్నబాబు మాదిగ... విశిష్ట అతిది గా డ్. సుబ్బారావు మాదిగ సమిష్టి గా మాట్లాడు జులై నెల 7 తారీకు నా ప్రతి మాదిగ పల్లెలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ మరియు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ 60 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించలని పిలుపు వివ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకు బోర) భద్రం మాస్టర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అనంతారపు రాజు మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు చాట్ల ఆశీర్వాదం మాదిగ,కాకినాడ జిల్లా ఎంఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ, ఎం ఎస్ పి ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి అడసారా హరిబాబు మాదిగ, దేవర సురేష్,మిరియాల వీరబాబు, దుళ్లపల్లి రవి, తాతపూడి దివాకర్, నరుకుర్తి రాజు,తుమ్మలపల్లి చిన్న, తుమ్మలపల్లి సంతోష్, కొమ్ముకూరి నాగేశ్వరరావు, నురుకుర్తి ఫకీర్, ఎం ఈ ఎఫ్ సభ్యులు బెన్ జాన్సన్ , వీర్రాజు , ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు...

## టీటీడీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు

ఐటీడీఏ కాలనీ రామాలయంలో వారం రోజులు టీటీడీ భజన ప్రవచన కార్యక్రమం



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** మండలంలో సింగవరం ఐటీడీఏ కాలనీ రామాలయంలో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 3 నుండి చీడిపాలెం పంచాయతీ ఐటిడిఏ కాలనీ రామాలయంలో టీటీడీ ధర్మాచారి పద్మరాజు ఆధ్వర్యంలో భజన ప్రవచన కార్యక్రమాలను చేపట్టారు. దీనిలో భాగంగా శుక్రవారం గ్రామస్తులు భక్తి శ్రద్ధతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. వారం రోజులపాటు ఆలయంలో భజన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ధర్మాచారి పద్మరాజు తెలిపారు. గిరిజనులలో భక్తి భావాన్ని పెంపొందిస్తూ, చర్యలలో భాగంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతినెల ఒక్కో గ్రామంలో ఐదు రోజులపాటు భజన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలను శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గ్రామ పెద్దలు మహిళలు భజన బృంద సభ్యులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి బండారు శ్రీనివాస్ రూ.10 వేలు ఆర్థిక సాయం



**ఆలమూరు, జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం మూలస్థానం అగ్రహారం కు చెందిన మట్టపర్తి రాంబాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కారణంగా ఆయన కుటుంబ సభ్యులకు కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రాంబాబుకు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఖరీదైన వైద్యం అందించవలసి ఉంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాంబాబు కుటుంబానికి తన వంతు సహాయంగా బండారు శ్రీనివాస్ తాను అందించే సాయాన్ని స్థానిక జనసేన పార్టీ నాయకులు సలాది జయప్రకాష్ నారాయణ (జెపి) చేతుల మీదుగా రాంబాబు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భావిశెట్టి తాతాజీ, కూటమి నాయకులు తోట నాగేశ్వరరావు,కోటిపల్లి శ్రీనివాస్,తోరాటి అర్జున్ రావు,గానుగుల చిన్న,ఉప్పులూరి పండు, వెంకటేష్,రాజు, ఉప్పులూరు విజయ దుర్గ,పెద్ద తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నీడ..ఇందిరమ్మ ఇండ్ల పథకం

మాజీ కౌన్సిలర్ సంగీత ఖాందేశ్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం గూడు లేని నిరుపేదలకు నీడనిచ్చే పథకమని మున్సిపల్ మాజీ రెండవ వార్డు కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది సంగీత ఖాందేశ్ అన్నారు. పట్టణంలోని నకాష్ కాలనీలో ఉండడానికి నీడలేని భూస భాగ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో శుక్రవారం సంగీత ఖాందేశ్ మున్సిపల్ ప్రత్యేక అధికారుల చేతులమీదుగా లబ్ధిదారులకు మంజూరు కాపీని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి కృషితో ఇంట్లో లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజురవుతున్నాయన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల నిధులు మంజురవుతున్నాయని, ఇండ్లు లేని నిరుపేదలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఖాందేశ్ సత్యం, వినోద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి

-బడిబాట కార్యక్రమంలో..

-విద్యార్థి సేన డిమాండ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నూతన అకాడమిక్ సంవత్సరం ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వ విద్యాసంస్థల్లో, ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని శుక్రవారం విద్యార్థి సేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ నాయక్ సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూళ్ళు ప్రారంభమయ్యే లోపు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, డేస్క్ బెంచీలు ఏర్పాటుచేసి, చిన్నపాటి మరమ్మత్తులు ఉంటే చేయించాలని, ప్రభుత్వ విద్య సంస్థల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ సంస్థలను సీజ్ చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ బడిబాట కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సిద్ధార్థ, అరవింద్, అంజి, చిన్న తదితరులు ఉన్నారు.

# 50 సంవత్సరాల మోరిని కబ్జా చేసిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు

- అధికారుల ముందు చెప్పేందుకు భయపడుతున్న గ్రామస్తులు

- ఆ నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులు

- మురికి నీరు బయటకు వెళ్లకపోవడంతో వృద్ధి చెందుతున్న దోమలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామలో 50 సంవత్సరాలుగా ఉన్న మోరి స్థలాన్ని బిజెపి, కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసినట్లు బాధితుడు జనగామ గ్రామానికి చెందిన డాకూరి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఇంటి నెంబర్ 4 - 73 గల ఇంటి నుండి వృధా నీరు వర్షపు నీరు వెళ్లడానికి మోరీ కోసం గజం వెడల్పు, 65 గజాల పొడవుతో కొనుగోలు చేసిన స్థలాన్ని బిజెపి గ్రామ డాకూరి అమ్రేష్ తో పాటు కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజులు కబ్జా చేసి, ఇట్టి స్థలం కి ఇంక్వైరీ కి వచ్చిన ప్రభుత్వ అధికారుల ముందు ఇతరులు మాట్లాడకుండా అన్ని తానే అంటూ పాత రాజు మాట్లాడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ బిజెపి గ్రామ అధ్యక్షుడైన డాకూరి అమ్రేష్ కుటుంబ సభ్యులతో మోహన్ కుటుంబ సభ్యులను పై దాడి చేసినట్లు బాధితుడు మోహన్ పేర్కొంటున్నారు. ఈ స్థలాన్ని అమ్మినట్లుగా స్థల యజమాని కుమారుడైన మద్దూరి కిష్టారెడ్డి చెబుతున్నప్పటికీ అతని పేరు మీద లేని స్థలాన్ని అతను ఎలా అమ్ముతాడని తిరకాసు పెడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడు. 35 సంవత్సరాల క్రితం ఏ గ్రామంలోనైనా కొద్ది స్థలాన్ని కొంటె సాదా బైనామాల ద్వారానే కొనుగోలు అమ్మకాలు జరిగేవనీ, నేటికీ గ్రామాలలో పురాతన ఇండ్లు గ్రామపంచాయతీ ఆన్లైన్ రికార్డులో లేవు, సాధారపై నామాలపై కొనుగోలు చేసిన చాలా ఓపెన్ స్థలాలు ఇండ్లు ఉన్నాయనీ, వాటిని ఎవరు ఆక్రమించాలి అని బాధితుడు పేర్కొంటున్నాడు. నేను నా మోర్ గురించి ఫిర్యాదు చేస్తే ఊరు మొత్తంలో మోరీలు ఉన్నాయని ఈ మోరి కిలోమీటర్ వరకు ఉందని జనగామ గ్రామ మాజీ సర్పంచ్, ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు చెబుతూ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కబ్జా చేసిన వారిని పక్కన ఉంచుకొని విచారణ చేస్తే అతని ముందు గ్రామస్తులు నిజాన్ని చెప్పకపోవడంతో అదే నిజమని బిబిపేట ఎంపీ ఓ నమ్మి తన ఇంటిలో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్న అధికారులు పట్టించుకోక తనకు తన కుటుంబ సభ్యులకు ఎక్కడ డెంగ్యూ, మలేరియా తోందోనని భయాందోళనలకు గురి అవుతున్నానని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నాను అన్నారు.

# గ్రేటర్ హైదరాబాదులో నకిలీ బర్త్ డేట్ సర్టిఫికెట్లు ఎలా పుట్టుకొస్తున్నాయి




**రంగారెడ్డి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఇన్స్టంట్ అప్రూవల్ సిస్టం ఉండడంతో కొన్ని మీ సేవ కేంద్రాలు దీన్ని దుర్వినియోగం చేశాయని అధికారులు గుర్తించారు. దీంతో పాటు కొంత మంది హెల్త్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెడికల్ ఆఫీసర్లు సైతం సహకరించారని తేలింది. దీంతో ఈ సర్టిఫికెట్ల నమోదు చేసే రిజిస్ట్రార్లు, మీ సేవ కేంద్రాల నిర్వాహకుల పైనా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, సిద్దిపేట పోలీసు కమిషనరేట్ల పరిధిలో ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసిన విషయం తెలిసిందే.

**బాధ్యులపై చర్యలు..**

ఫేక్ సర్టిఫికెట్లు జారీచేయడానికి కారణమైన హెల్త్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెడికల్ ఆఫీసర్ల పై చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే 16 మంది హెల్త్ అసిస్టెంట్లు, 15 మంది కంప్యూటర్ ఆపరేటర్లను విధుల్లో నుంచి తొలగించారు. మరో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను పేరెంట్ డిపార్ట్ మెంట్‌కు పంపించారు. ఇంకో నలుగురు మెడికల్ ఆఫీసర్లపై చర్యలు తీసుకోనున్నారు.

**22,906 ఫేక్ సర్టిఫికెట్లు..**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 22,906 ఫేక్ సర్టిఫికెట్లను జీహెచ్ఎంసీ రద్దు చేసింది. వీటిలో బర్త్ సర్టిఫికెట్లు 21,001, డెత్ సర్టిఫికెట్లు 1,906 ఉన్నాయి. మెహిదీపట్నంలో అత్యధికంగా 5,403 బర్త్ సర్టిఫికెట్లు ఉన్నాయి. తర్వాత చార్మినార్ 3,256, బేగంపేట్ 2,123, సికింద్రాబాద్ 1,511, ఫలక్ నుమా సర్కిల్ పరిధిలో 1,383 ఫేక్ సర్టిఫికెట్లు ఉన్నట్టు అధికారులు గుర్తించడంతోపాటు వాటిని రద్దు చేశారు. డెత్ సర్టిఫికెట్లు అత్యధికంగా బేగంపేట్ సర్కిల్ పరిధిలో 251 ఉన్నాయి. తర్వాత మెహిదీపట్నం సర్కిల్‌లో 186 ఉన్నాయని గుర్తించారు.

సర్కిల్ పేరు : బర్త్ సర్టిఫికెట్లు : డెత్ సర్టిఫికెట్లు

కాప్రా , 194 , 44
ఉప్పల్ , 56 , 9
హయత్ నగర్ , 169 , 39
ఎల్బీనగర్ , 262 , 29
సరూర్ నగర్ , 226 , 49
మలక్ పేట్ , 539 , 72
సంతోష్ నగర్ , 168 ,, 28
చాంద్రాయన్ గుట్ట , 184 , 40
చార్మినార్ , 3256 , 57
ఫలక్ నుమా , 1383 , 113
రాజేంద్ర నగర్ , 216 , 88
మెహిదీపట్నం , 5403 ,, 186
కార్వాన్ , 494 , 77
గోషామహల్ , 611 , 164
ముషిరాబాద్ , 753 , 119
అంబర్ పేట్ , 203 , 50
ఖైరతాబాద్ , 501 , 5
జూబ్లీహిల్స్ , 138 , 39
యూసుఫ్ గుడ , 257 , 27
శేరిలింగంపల్లి , 428 , 104
చందానగర్ , 21 , 6
ఆర్సీపురం , 314 , 9
మూసాపేట్ , 322 , 49
కూకట్ పల్లి , 576 , 76
కుత్బుల్లాపూర్ , 279 , 30
గాజులరామారం , 166 , 31
ఆల్వాల్ , 33 , 6
మల్కాజ్ గిరి , 215 , 24
సికింద్రాబాద్ , 1511 , 85
బేగంపేట్ , 2123 , 251
మొత్తం , 21,001 , 1906

## బిజెపి నూతన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొత్తూరు గంగాధర్ కు సన్మానం

-సన్మానించిన పార్టీ కార్యకర్తలు..

-ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కొత్తూరు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆలూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నూతనంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సహకారంతో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పదవి పొందిన కొత్తూరు గంగాధర్ ను శుక్రవారం బిజెపి పార్టీ కార్యకర్తలు అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పదవి రావడానికి కారణమైన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి కొత్తూరు గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. కొత్తూరును సన్మానించిన వారిలో మండల బిజెపి అధ్యక్షుడు సూర శ్రీకాంత్, మల్లయ్య, డాక్టర్ అరుణ్, హర్ష, హరీష్, తిరుమన్ పల్లి సుభాష్, రాజేందర్, మల్లయ్య, సింగం కిషోర్ తదితరులు ఉన్నారు

## ఆలూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆలూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు సూర శ్రీకాంత్, బిజెపి నాయకులతో కలిసి15 మంది బాధితులకు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరు గ్రామంలోని ప్రజలు పార్టీలకు అతీతంగా ఎవరైన అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పిస్తానని, ఇంకా ఎవరైనా అనారోగ్యానికి గురైన బాధితులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎవరైనా సరే ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఎల్ఓసి, సీఎంఆర్ఎఫ్ లు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొత్తూరు గిరీష్, నాయకులు డాక్టర్ అరుణ్, హరీష్, మల్లయ్య, సుభాష్, రాజేందర్, కిషోర్, రామకృష్ణ, సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సల్లంగా ఉండయ్యా..వినయ్ రెడ్డి

-లబ్ధిదారురాలు పద్మ..

-ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేసిన వినయ్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు పద్మకు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి శుక్రవారం మంజూరు పత్రాన్ని అందజేశారు. ఉండడానికి నీడలేని మాకు నీవు అండగా నిలబడి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించావని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ లబ్ధిదారురాలు పద్మ వినయ్ రెడ్డిని సల్లంగా ఉండయ్యా వినయ్ రెడ్డి అని దీవించింది. ఎప్పటికీ నీ వెంటే ఉంటామని హామీ ఇచ్చింది. వినయ్ రెడ్డి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ ఇట్టేడి నర్సారెడ్డి, నాయకులు పండిత్ పవన్, నటరాజ్ తదితరులు ఉన్నారు.

## పిల్లలమర్రి చెన్నకేశవస్వామికి పుష్పాలంకరణ సేవ



**సూర్యాపేట రూరల్,(పిల్లలమర్రి) జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి శుక్రవారం సందర్భంగా అర్చకుడు ముదుంబై రఘువరన్ ఆచార్యులు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు.ఆలయంలో స్వామికి శుక్రవారం విశేషంగా అలంకరణ కుంకుమార్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేస్తారు.అర్చకుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భక్తుల సహకారం అందించాలని విశేష పూజల సందర్భాలలో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్, ఛైర్మెన్ గుకంటి రాజబాబు, భక్తులు సోమగాని లింగస్వామి అర్చన, ముదుంబై సారిక, గుజ్జ శ్రీదేవి, గవ్వ విజయలక్ష్మీ, మెరెడ్డి సువర్ణ,గవ్వ అహల్య,అంకం భిక్షం మల్లీశ్వరి తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా విరాళం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా :లింగంపేట మండల కేంద్రంలోని శ్రీ మత్తడి పోచమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర జాగృతి యువజన విభాగం కన్వీనర్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ రెండు లక్షల పదకొండు వేల రూపాయలు విరాళాన్ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధూర్శెట్టి అశోక్, కోశాధికారి గుజ్జరి మారుతి, గౌరవ అధ్యక్షులు శంకర్ గౌడ్, ఆలయ కార్యవర్గ సభ్యులు రాజారాం బాలయ్య, పోకల సాయిరాం, సుప్పాల నారాయణ, బైరయ్య, గుండ బాలకిషన్ పాల్గొన్నారు.

## మోడీ 11 సంవత్సరాల పాలన తో భారత్ అభివృద్ధి...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** 11 ఏళ్ల నరేంద్ర మోదీ పాలనలో భారత్ ఏ విధంగా అభివృద్ధి చెందిందో వివరించడానికి, వికసిత్ భారత్ ఎలా సాకారం అవుతుందో అని సంకల్పంతో సహకారం పేరుతో శుక్రవారం రాజంపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ. 11 ఏళ్ళల్లో భారత్ ఎలా అభివృద్ధి చెందిందో, యావత్ భారతదేశ ప్రజలు గమనించాలని అన్నారు. అలాగే ఇంటింటికి గడపగడపకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకుపోతామని ఇక ముందు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మోదీ ప్రభుత్వం చేపట్టనుందో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళతాం అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో యోగా అవగాహన కార్యక్రమం



**జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు యోగ అవగాహన మరియు సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విక్టర్ గారు, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారు , టిజివోస్ జిల్లా కార్యదర్శి సాయిరెడ్డి గార్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ముఖ్యమైన అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-%"నిత్యజీవితంలో యోగాన్ని భాగంగా చేసుకోవాలి. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత కోసం యోగ సాధన తప్పనిసరి. ప్రస్తుతం కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలి, అలాగే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యాంశంగా, "ఆయుర్ చైతన్యం ఆయుర్వేద మరియు పంచకర్మ వైద్యశాల" ప్రొప్రైటర్ డాక్టర్ చైతన్య సురేష్ గారి సహకారంతో యోగ శిక్షకులు మరియు యోగ సాధకులకు ప్రత్యేకంగా రూపొందించిన స్పాన్సర్డ్ %౧%-షర్ట్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: %TNGOs% సహాధ్యక్షులు %వీ%. చక్రధర్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ గణేష్,%ఒ+ూం% సంయుక్త కార్యదర్శి నరసింహులు ,జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, ఆయుష్ వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. విజయ, డా. చైతన్య, డా. నసీం సుల్తానా,ఆయుష్ పారామెడికల్ సిబ్బంది శ్రీనివాస్, మహమ్మద్ బైగు, కిషోర్,యోగ శిక్షకులు, ఇతర శాఖల అధికారులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బేరి రామచందర్ యాదవ్



**రంగారెడ్డి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్ రాజబాబు బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి , సత్యనారాయణ, నాగరాణి ఆహ్వానం మేరకు మహేశ్వరి వినయ్ కిరణ్ వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ రాజబాబు సత్యనారాయణ, నాగమణి, రమేష్ బాబు, మల్లమ్మ ఆహ్వానం మేరకు ఈ ఎఫ్ కన్ కన్వెన్షన్ నర్సింగ్ రాజేంద్రనగర్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బృందం హాజరై వధూవరులను ఆశీర్వదించి భోజన తాంబూలాలు స్వీకరించి బంధువులందరినీ కలిసి రావడం జరిగింది. ఆర్. రాజబాబు మామ సత్యనారాయణ, రమేష్ బాబు బంధువులందరినీ స్వాగతం పలుకుతూ మర్యాదతో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెళ్లి అనేది గౌరవప్రదమైన వేడుక బంధువులు ఎవరు ఆహ్వానించిన మనము హాజరై ఒకరికొకరు పరిచయాలు పెంచుకొని బీసీలందరూ ఏకమయ్యే విధంగా పరస్పరంగా గౌరవించుకోవాలని బంధువులతో రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కోరడం జరిగింది.ఏఎఫ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ వివాహ మహోత్సవానికి బేరీ రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ చంద్రశేఖర్ యాదవ్ వనపర్తి గొర్రెల మేకల సంఘం అధ్యక్షులు మధు యాదవ్ బంధువులు హాజరై ఆశీర్వదించారు. రాజబాబు రమేష్ సత్యనారాయణ ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## తాగునీరు వృధాగా పోతున్న పట్టించుకోని అధికారులు

టీ. మణి రాంసింగ్,సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి







**బెల్లంపల్లి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కంపెనీకి సంబంధించిన తాగునీరు పైపు లైన్ కు రంధ్రాలు పడి త్రాగుటకు వదిలిన మంచినీరు వృధాగా పోవుచున్నవి ఇవి 30వ వార్డు మహమ్మద్ ఖాసిం బస్తీకి చెందిన చౌరస్తాలో ఉన్న పైపులైనుండి రంధ్రాలు పడి నీరు వృధాగా పోవుచున్నవి అందువల్ల వృధాగా పోకుండా పైపులైన్లను మరమ్మత్తు చేయాలని సింగరేణి కి సంబంధించిన బెల్లంపల్లి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు మనవి చేసుకుంటున్నాము.సింగరేణి యాజమాన్యం కోట్ల రూపాయలు వెచ్చించి బెల్లంపల్లి పట్టణంలోని ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. అయిన పైపు లైన్ పగిలి నీరు వృధాగా పోతున్న బెల్లంపల్లి ఉన్న సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు చెప్పిన వారు నిమ్మకు నీరెత్తని చందంగా ఉంటున్నారు. దీనికి సంబంధిత అధికారులు,మందమర్రి జీ యం చొరవ తీస్కొని బెల్లంపల్లి పట్టణ ప్రజలకు తాగునీరు వృధాగా పోకుండా పైపు లైన్లను మరమ్మత్తులు చేయించాలని కోరుకున్నారు.కేనియెడల సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయం ముందు టీ ఎన్ టీ యూ సీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామనీ టీఎన్టీయూసీ నాయకులు హెచ్చరించారు...

## 11 సంవత్సరాలు కేంద్రంలో మోడీ విజయాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దేవునిపల్లి మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండపంలో పట్టణ ఉపాధ్యక్షులు చిన్నోళ్ల రజనీకాంత్ రావు గారి అధ్యక్షతన 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం – సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన లిరాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ విపుల్ జైన్ మాట్లాడుతూ. మోది ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా సాధించిన విజయాలు పట్టణంలోని 49 వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలని, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శాసన సభ్యులు గా ఎన్నికైన నాటి నుండి అవినీతి రహిత కామారెడ్డి గా, నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత్ అవినీతి రహిత భారత్ గా స్కాం లు లేని భారత్ గా ముందుకు సాగుతుందని ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రతి ఒక్కరికి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబా నగర్ లో చే పట్టిన భూభారతి ఉత్సవాలు భూభారతి చట్టాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం రైతులకుపిలుపు

భూ సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం'







**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి భీంగల్,, జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలంలోని బాబా నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నాడు భూ భారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు.తహశీల్దార్ మొహమ్మద్ షబ్బీర్.ఆధ్వర్యంలో రైతుల నుంచి.భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కారిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైతుకు భూ సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు రెవెన్యూ శాఖ రైతుల కోసం పనిచేస్తుందని తహసిల్దార్ చెప్పడం జరిగింది. ఏదైనా భూ సమస్య ఉంటే మధ్యవర్తి వ్యక్తులకు నమ్మద్దు అని తహసిల్దార్ చెప్పడం జరిగింది రైతుల ఏ సమస్య అయినా భూభారతిలో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు ఇచ్చిన తర్వాత సర్వే చేసి రైతులకు న్యాయం జరిగేలా చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు యువ రైతు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని యువ రైతు మంద గోవర్ధన్. రైతుల పక్షాన మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో ఆర్ ఐ మల్లేష్, %= అ% సాయ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ సృజన, సొసైటీ చైర్మన్ శివ సాయి నర్సయ్య, నాయకులు సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దున్న గంగాధర్ , ధర్పల్లి రవీందర్ భూమ మహేందర్ నాయకులు క్రిస్టియన్ కమ్యూనిటీ జిల్లా సెక్రెటరీ మాణిక్యాల శ్రీనివాస్ రెవెన్యూశాఖ, సర్వే అధికారులు,సలహా కమిటీ సభ్యులు మహిళా రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం.

భారతీయ జనతా పార్టీ

శాసన మండలి సభ్యులు శ్రీ సోము వీర్రాజు



**రాజమహేంద్రవరం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణ దినోత్సవం ను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు , దేశవ్యాప్తంగా చేపట్టిన "అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే " కార్యక్రమంలో భాగంగా నేడు రాజమహేంద్రవరం ఎమ్మెల్సీ కార్యాలయం ఎదురుగా మొక్కను నాటిన శాసన మండలి సభ్యులు శ్రీ సోము వీర్రాజు గారు మరియు రాజ్యసభ సభ్యులు శ్రీ పాకా సత్యనారాయణ గారు.

# 9 నట్స్ ఆహార పదార్థాలతో ఆరోగ్యం

– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** పోషక విలువలు కలిగిన 9 నట్స్ ఆహారం తీసుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక దానవాయిపేట పెట్రోల్ బంక్ పక్కన 9 నట్స్ పేరిట నూతనంగా ఏర్పాటు చేసిన మిల్లెట్స్ షాపును ఆయన ముఖ్య అతిథిగా హాజరై 9 నట్స్ నిర్వాహకులు వై సత్తియ్య నాయుడు, ఆర్సీ శేఖర్, టిఎన్టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాస్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, 9 నట్స్ సృష్టికర్త కీర్తన తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ చిరు ధాన్యాలు.. ఇవి నిజానికి ఆరోగ్యాన్నిచ్చే సిరి ధాన్యాలన్నారు. మిల్లెట్స్.. కొన్ని రోజుల క్రితం వరకూ వీటిని సాధారణ ధాన్యాల్లానే చూసేవారని, కానీ... ఇప్పుడు హెల్త్‌ని కాపాడే గుళికల్లా చూస్తున్నారన్నారు. వీటిని కానీ, వాటితో తయారు చేసిన ఆహార పదార్థాలను తినడం వల్ల ఎన్నోబెనిఫిట్స్ ఉన్నాయన్నారు. రోజురోజుకి వీటి గురించి పెరిగిన అవగాహన వల్ల నేడు వీటిని ఎక్కువగా వాడుతున్నారన్నారు. పురాతన కాలం నాటి ఈ మిల్లెట్స్ అనారోగ్యానికి కారణమయ్యే రోగాలను దూరం చేసే బుల్లెట్స్‌లా పని చేస్తాయన్నారు. 9 నట్స్ నిర్వాహకులు వై సత్తియ్య నాయుడు, ఆర్సీ శేఖర్ మాట్లాడుతూ తమ షాపులో మిల్లెట్స్‌తో తయారు చేసిన బెల్లంతో తయారు చేసిన స్వచ్ఛమైన నేతి మిఠాయిలు, నమ్కీన్స్, కుక్కీస్, చాక్లెట్స్ అండ్ ప్రొటీన్ బార్స్, చిక్కీలు, ఉదయం పూట తయారు చేసుకునే వివిధ అల్పాహారలకు సంబంధించిన పిండి, రవ్వలు తదితర ప్రొడక్ట్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద లభించే ప్రొడక్ట్స్‌లో మైదా ఉండదని, షుగర్ కంటెంట్ అస్సలు ఉండదన్నారు. 9989266661 నెంబర్లో సంప్రదించి ఆర్డర్లు ఇస్తే బల్క్‌గా సప్లై చేస్తామన్నారు. హోమ్ డెలివరీ కూడా చేస్తామన్నారు. త్వరలో మరిన్ని శాఖలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాగా మిల్లెట్స్ ఆహార పదార్థాలలో ఎన్నో పోషకాలు ఉన్నాయన్నారు. ఎక్కువగా ఫైబర్, ప్రోటీన్స్ ఉండడంతో పాటు గ్లూటెన్ ఫ్రీ ఫుడ్‌గా ఇది పాపులర్‌గా ఉందన్నారు. ఇందులో పిండి పదార్థాలు, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయని, గ్లూటెన్ రహిత శాకాహారి ధాన్యంగా వీటిని చెప్పొచ్చన్నారు. వీటిలో ఫాస్పరస్, కాల్షియం కూడా ఎక్కువగా ఉంటాయన్నారు

# ప్రభుత్వఆస్తిని నష్టం చేసిన వారిపై మున్సిపల్ కమిషనర్, ప్రాంతీయ పరిపాలనాధికారి చర్యలేవి,మామూళ్ల మత్తులో తేలుతున్నారా

**యానాం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** యానాం మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో త్యాగరాయ వీధిలో కొత్తగా కడుతున్న అపార్ట్మెంట్ యాజమాన్యం/ కాంట్రాక్టుదారుడు అపార్ట్మెంట్ ముందున్న మురికి కాలవలను మూసివేసి,మురికి-కాలువలను విరగకొట్టి- ప్రభుత్వఆస్తిని నష్టం చేశారని ఆధారాలతో సహా,పలుమార్లు మున్సిపల్ కమిషనర్, ప్రాంతీయ పరిపాలనాధికారికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుపో పోవడం వెనక ఆంతర్యం ఏమిటి? ఈఅధికారులు మామూళ్ల మత్తులో తేలుతున్నారా?? లేక అపార్ట్మెంట్ యాజమాన్యం మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు అనుచరులని ప్రభుత్వ ఆస్తిని నష్టంచేసిన అపార్ట్మెంట్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి భయపడుతున్నారా?? ఎన్నో ప్రజాసమస్యలకు ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి..

**అపార్ట్మెంట్ యాజమాన్యం**

ఇసుకలోడులతో హెవీ-లారీలు మురికి కాలువల పైనుండి వెళ్లడం వలన, సిమెంటు గట్టులు విరిగిపోయి,కాలువలో ప్రవహించే నీరు ఎటూవెళ్లకుండా ఆగిపోవడంతో, దుర్వాసనతో పాటు దోమలుచేరి ప్రజలు రోగాలబారున పడుతున్నారని, అదేవిధంగా పక్కనే ఉన్న సిమెంట్ రోడ్డును కూడా పాడుచేశారని, అపార్ట్మెంట్ కడుతున్నప్పుడు నుండి ఇదేపరిస్థితి నెలకొందని పలుమార్లు ప్రాంతీయ పరిపాలన అధికారికి,మున్సిపల్ అధికారి ఖండవల్లి రామకృష్ణకు పలుమార్లు పిర్యాదులు చేసినా స్పందించకుండా చోద్యంచూస్తూ మామూళ్ల మత్తులో తేలుతున్నారా?? యానాంలో ఉన్న ప్రభుత్వ అదికారులకు ప్రజాసమస్యలపై ప్రజలు-బాటసారులు- వాహనదారులు పదే-పదే అధికారులకు పిర్యాదులు చేస్తుంటే స్పందించడం లేదంటే దానివెనుక అపార్ట్మెంట్ యాజమాన్యం/ కాంట్రాక్టు దారుడు నుండి అధికారులకు భారీమొత్తంలో వసూళ్ల(డబ్బులు) అందుతున్నాయా? అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.ప్రజాసమస్య ఇదిఅని యానం నియోజవర్గంలో ఏ- ప్రభుత్వ అధికారికైనా ఫిర్యాదుచేస్తే స్పందించకుండా మా- డబ్బులు మాకుఇస్తే చాలు,అపార్ట్మెంట్ యాజమాన్యం మీ- పనులు మీరు చేసుకోండి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై మేమేమి స్పందించం అన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారా? పుదుచ్చేరి నుండి ఏ- అధికారి అయినా యానం నియోజకవర్గం లో పనిచేయడానికి రాజకీయ నాయకులకు డబ్బులిచ్చి మరీ యానం బదిలీలు చేయించుకుంటున్నారని,యానం నియోజకవర్గం అంటే ఒక బాతుగుడ్డని, యానం వెళితే కోట్లు సంపాదించుకోవచ్చు అని,యానం వచ్చి ఇక్కడ ఉద్యోగాలు చేస్తూ ప్రజా సమస్యలపై స్పందించడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వ అధికారులు ప్రజా- సమస్యలపై స్పందించి ఆపార్ట్మెంట్ ప్రక్కన ఉన్నసిమెంటు రోడ్డును పాడుచేసి మురికి



కాలువలను మూసివేసి మురికికాలువను విరగకొట్టి,మురికినీరు వెళ్లకుండా ప్రభుత్వ ఆస్తిని నష్టంచేసిన అపార్ట్మెంట్ యాజమాన్యం/ కాంట్రాక్టుదారుని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అపార్ట్మెంట్ పరిసర ప్రాంత ప్రజలు బాటసారులు-వాహనదారులు-ఫిర్యాదు దారుడు సంబంధిత అదికారులను ఉన్నతాధికారులను కోరుతున్నామని తెలిపారు.

# వాంబే గృహాల్లోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నాం



– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

– 6వ డివిజన్ వాంబే గృహాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రాజమహేంద్రవరం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** నగరంలోని వాంబే గృహాల్లో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 6వ డివిజన్ వాంబే గృహాల వద్ద సెప్టిక్ ట్యాంకులకు, ఉప్పు వీధిలో డ్రైనేజీల కల్వర్టుల మరమ్మతులు చేసేందుకు రూ. 12 లక్షలతో శుక్రవారం ఆయన కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా 6వ డివిజన్, ఆదెమ్మ దిబ్బ, లింగంపేట, మున్సిపల్ కాలనీ, రత్నంపేట తధితర ప్రాంతాల్లో ఉన్న వాంబే గృహాల్లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. పక్కాగా శానిటేషన్ అమలు జరిగేలా చూస్తున్నామన్నారు. కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. 6వ డివిజన్ వాంబే గృహాల్లో నెలకొన్న సెప్టిక్ ట్యాంకుల సమస్యను గతంలోనే తమ సొంత ఖర్చులతో పరిష్కారం చూపిద్దామనుకున్నామని గుర్తు చేశారు. మేమే చేయించుకుంటామని స్థానికులు. ఆనాడు అన్నారని, ఆనాటి నుంచి నేటి వరకూ ఆ సమస్య అలాగే ఉండిపోయిందన్నారు. ఇప్పుడు దానికి పరిష్కార మార్గం చూపిస్తున్నామన్నారు. రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు మాట్లాడుతూ ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శాశ్వత పరిష్కారం చూపిస్తున్నారన్నారు. నగరంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 11 నెలల్లో నగరంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు రూ. 100 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని డబుల్ ఇంజన్ సర్కారులో శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాపు భవన్‌కు స్థలం కేటాయించడంపై హర్షం..

–మంత్రి కందుల దుర్గేష్‌కు నాయకుల కృతజ్ఞతలు

**రాజమహేంద్రవరం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు గ్రామానికి సమీపంలో కాపు భవనం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 30 సెంట్ల భూమిని కేటాయించడం పట్ల కాపు సంక్షేమ, సేవా సంఘం ప్రతినిధులు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. చాలా సంవత్సరాల నుంచి స్థలం కేటాయించాలని కోరుతున్నామని ఆ కల ఇప్పటికీ సాకారం అయ్యిందని పేర్కొన్నారు. స్థానిక ఆనంద్‌రీజెన్సీ కాటన్ హాల్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కాపు సంక్షేమ, సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు రామినీడు మురళీ, గౌరవ సలహాదారుడు దొండపాటి సత్యంబాబు, కార్యదర్శి చింతం వీరబాబు మాట్లాడారు. గడచిన ఎన్నికల ముందుకు కందుల దుర్గేష్ తమ సంఘానికి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారని, ఆయన ఇప్పుడు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి హోదాలో జిల్లా కలెక్టర్‌తో నిత్యం సంప్రదింపులు జరిపి బొమ్మూరు గ్రామంలో ఆర్ఎస్ నెం.386/10లో 30 సెంట్ల భూమిని కేటాయించేందుకు చొరవ తీసుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి



పురంధరేశ్వరి, మాజీ ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు కూడా కాపు భవన్‌కు స్థలం కేటాయించేందుకు సహకరించారని ధన్యవాదాలు తెలిపారు. కాపుల్లో ఎన్ని సంఘాలు ఉన్నా అందరూ ఐక్యంగా ముందుకు సాగుతామని, త్వరలో మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో కనస్ట్రక్షన్, ప్లానింగ్, ఫైనాన్స్ కమిటీలను ఏర్పాటు చేసి నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాలిక సిద్ధం చేస్తామని వెల్లడిరచారు. కందుల మంత్రి కావడం కాపు జాతి చేసుకున్న అదృష్టమని, ఆయన తమ సంఘానికి, కాపు జాతికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేసారు. కళ్యాణ మండపంతో పాటు హాస్టల్‌ను కూడా నిర్మాణం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని, విస్తరణకు స్థలం అవసరమైతే మళ్లీ భూమి



కావాలని ప్రతిపాదిస్తామని పేర్కొన్నారు. కూటమికి గడచిన ఎన్నికల్లో కాపు జాతి మొత్తం ఓట్లేసి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించడం జరిగిందన్నారు. కాపు సంక్షేమ సంఘం ద్వారా జాతికి ఉపయోగపడేలా స్కాలర్‌షిప్పుడు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కాపు భవన్ పూర్తయితే ఆ సేవలను మరింత ఎక్కువ మందికి అందించేందుకు వీలవుతుందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు పాటంశెట్టి రవి, చిక్కాల బాబులు, గట్టి నర్సయ్య, సత్యమూర్తి, గజేంద్ర, జక్కంపూడి అర్జున్, మంచాల సునీల్, మెంటే ప్రసాద్, బడే చంద్ర, పల్నాటి శ్రీను, కుచ్చు శ్రీను, తోరం నాగేంద్ర, అల్లాటి రాజు, నల్లం ఆనంద్, వెంకటేశ్వరరావు, రామ్‌జీ, నాని, బంటి తదితరులు పాల్గొన్నారు.

# పలుఆలయ హుండీ దొంగతనాల్లో నిందితుడు అరెస్ట్



**తూర్పుగోదావరి జిల్లా జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం, ఇటీవల వరుసగా జరిగిన ఆలయ హుండీ దొంగతనాలకు సంబంధించి జిల్లా పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులను ప్రతి ష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ నరసిం హాకిషోర్ ఆదేశాల మేరకు, దొంగతనా లకు పాల్పడిన పారేపల్లి బాబి (25) అనే యువకుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ. 95వేల నగదుతో పాటు, దొంగతనాలకు ఉపయోగిం చిన ఆటో, ఎలక్ట్రికల్ కట్టర్, ఒక సెల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ డిఎస్పి రమేష్ బాబు వెల్లడించారు ఈ దొంగతనాల పరంపరను ఛేదించేందుకు అడిషనల్ ఎస్పీ క్రైమ్ అర్జున్ సూచనల మేరకు, సెంట్రల్ జోన్ డీస్పీ కె .రమేష్ బాబు పర్యవేక్షణలో, రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, రాజమహేంద్రవరం సీఐ వర్రి అప్పారావు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై వి.అప్పలరాజు, హెడ్ కానిస్టేబుల్ టి. లోవకుమార్, కానిస్టేబుళ్లు బి.విజయ్కుమార్, పి. మహేష్ కుమార్, కె. పవన్ కుమార్, కె. శ్రీనివాస్ ఉన్నారు. సాంప్రదాయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించి, కచ్చితమైన సమాచారం మేరకు లింగంపేట వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా, నిందితుడు పారేపల్లి బాబి పట్టుబడ్డాడు. పోలీసుల విచారణలో నిందితుడు తాను హుండీ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడని డిఎస్పి తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తు ఐదు కేసులకు సంబంధించినదిగా గుర్తించారు కాకినాడ జిల్లా, తొండంగి మండలం, ఆనూరుకు చెందిన పారేపల్లి బాబి జల్సాలకు, జూదానికి అలవాటు పడి ఆర్థిక అవసరాల కోసం నేరాలకు పాల్పడటం ప్రారంభించాడు. అతను యూట్యూబ్లో క్రైమ్ సినిమాలు ఎక్కువగా చూసి, ఆలయ హుండీలను లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాత్రిపూట అద్దెకు తీసుకున్న ఆటోలో తిరుగుతూ, ఆలయాలను రెక్కీ చేసి, ఎలక్ట్రికల్ కట్టర్ ఉపయోగించి జల్సాల కోసం ఆలయాల్లో రెక్కీ చేసి హుండీలు కొట్టేశాడు గోవా వెళ్లాలని కొట్టేసిన సొమ్మును పోగేశాడు అప్పటికే మాటేసిన రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీసులకు చక్కగా చిక్కాడు. హుండీలను, ఆలయ గేటు తాళాలను తెరిచి చోరీలకు పాల్పడేవాడని విచారణలో వెల్లడైంది. నిందితుడు పారేపల్లి బాబిపై గతంలో కూడా పలు చోరీ కేసులు నమోదయ్యాయి. పాయకరావుపేట, తుని టౌన్, నర్సీపట్నం టౌన్, రాజమహేంద్రవరం త్రీటౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. కాగా నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహకిషోర్ ఈ కేసులో ప్రతిభచూపిన అధికారులు, సిబ్బంది, సాంకేతిక ఆధారాలను సేకరించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

అఖండ భూమి

శనివారం 07-06-2025

## త్యాగం, క్షమకు కట్టుబడి ప్రతి ఒక్కరూ తమలోని స్వార్థాన్ని త్యజించాలన్నదే బక్రీద్ ప్రధానోద్దేశం : మాజీమంత్రి ప్రత్తిపాటి

నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** "పరమపవిత్రమైన 'రంజాన్' తర్వాత ముస్లింలకు మరో ముఖ్యమైన పండగ బక్రీద్. త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండగను ముస్లిం సోదర, సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ పండుగలో భాగంగా మరణించిన తమ పూర్వీకులు, పెద్దలకు ఇష్టమైన కానుకలు సమర్పించి వారిని స్మరించుకుంటారు. మానవజీవితంలో త్యాగానికి ఉన్న విశిష్టతను చాటిచెప్పడమే బక్రీద్ పండుగ ప్రధానోద్దేశం. త్యాగం, క్షమకు కట్టుబడి ప్రతిఒక్కరూ తమలోని స్వార్థాన్ని త్యజించాలని చెప్పడమే ఈ పండుగలోని పరమార్థం. అటువంటి గొప్ప పండుగను నియోజకవర్గంలోని ముస్లింలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. రాగద్వేషాలకు, తారతమ్యాలకు అతీతంగా ప్రతి ముస్లిం అల్లాహ్ ఆదేశాలకు బద్ధుడై జీవించాలన్నదే బక్రీద్ తెలిపే మరో గొప్ప సందేశం. బక్రీద్ ను 'ఈద్ ఉల్ జుహా' అని కూడా పిలుస్తారు. ఇస్లాంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ముస్లింలు ఈ నెలలోనే ప్రారంభించడం మరో విశేషం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## మన వేపాడ మన నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయం

బాధితుడికి రూ. 10వేల 500లు అందజేత.



**వేపాడ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని దబ్బి రాజుపేట గ్రామానికి చెందిన పురోహితులు అంకజ్యోసుల రవి అనారోగ్యంతో బాధపడుతుండడంతో వేపాడ గ్రామానికి చెందిన "మన వేపాడ - మన నేస్తం" స్వచ్ఛంద సంస్థ సభ్యులు రూ. 10వేల 500లు ఆర్థిక సహాయంగా అందజేశారు. బాధితుడు గత 21రోజులుగా విశాఖ గాయిత్రి ఆసుపత్రిలో చేరి, యురనరీ సర్జరీ చేయించుకొని,3రోజుల క్రితం డిశ్చార్జి అయి ఇంటికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న మన వేపాడ -మన నేస్తం"స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మందులు ఖర్చులు నిమిత్తం అందజేశారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన




**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** కొల్లుబోయిన వారి గృహప్రవేశం వేడుక లో పాల్గొన్న మురళిరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో కొల్లుబోయిన సూరిబాబు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోన బాబ్జి కోన సత్తిబాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానం లో అంకాళమ్మ వారికి విశేష పూజలు



**శ్రీశైలం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. బాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళల్ గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది.కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది.. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన దమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి. అని శ్రీశైల దేవస్థానం ఈవో శ్రీనివాసులు తెలిపారు

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వార్ల ఊయల సేవ





**శ్రీశైలం జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించ బడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు వేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార. పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయల సేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జంపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది. ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు

## ప్రత్తిపాటి ఆదేశాలతో ఈద్గా వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన చైర్మన్ రఫానీ, టిడిపి నాయకులు



**చిలకలూరిపేట జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన త్యాగనిరతిని చాటే ఈదుల్ అదా, బక్రీద్ పండుగను పురస్కరించుకొని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు. మునిసిపల్ కమిషనర్ పీ.శ్రీ హరిబాబు పారిశుద్ధ్య కార్మికులుతో బక్రీద్ పండుగ సందర్భంగా వేలాది మంది ముస్లిం సోదరులు ప్రత్యేకంగా నమాజ్ చేసే (ప్రార్థన జరిపే) ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టారు .ఈ పనులను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలుగుదేశం పార్టీ నాయకులు పరివేక్షించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రార్థనలు చేసుకునేందుకు ఈద్గా కు వచ్చే ముస్లిం సోదరులకు వేసవి తాపం అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ మైనార్టీ సెల్ నాయకులు ,తెలుగుదేశం పార్టీలోని వివిధ హోదాల్లోని నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేట అభివృద్ధికి ప్రత్తిపాటి పుల్లారావు కృషి : మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేట జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, తన చాంబర్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిందని, ఈ కాలంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నియోజకవర్గ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

సాగర్ నుండి చిలకలూరిపేట మంచినీటి చెరువుకి నేరుగా పైప్‌లైన్ వేయించడం చాలా గొప్ప విషయమని, ఈ విషయంలో ప్రత్తిపాటి పుల్లారావుకు మున్సిపల్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సర కాలంగా, కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పురపాలక సంఘంలో పారిశుద్ధ్యం మరియు తాగునీటి విషయంలో చాలా కట్టుదిట్టంగా వ్యవహరించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించే వారిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇవ్వడం కూడా ప్రశంసనీయం అని చైర్మన్ పేర్కొన్నారు.

**మంచినీటి చెరువులు నిండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం**

నిన్నటితో ఒక చెరువు పూర్తిగా నిండిందని, ఈరోజు మరొక చెరువు నిండుతుందని, రానున్న నాలుగు నెలల పాటు చిలకలూరిపేట ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కృషి చేశారని షేక్ రఫాని తెలియజేశారు.

**అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు**

నూతన రోడ్లు మరియు రోడ్ల మరమ్మత్తుల కోసం రూ. 2 కోట్లు,



అలాగే బీపీఎల్ స్కీమ్ కింద రూ. 4 కోట్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్తిపాటి పుల్లారావు తీసుకొచ్చారని చైర్మన్ తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం మాత్రమే కాకుండా, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలియజేశారు.చివరగా, టెండర్లు పిలిచిన పనులన్నీ ఈ కౌన్సిల్‌లోనే పూర్తయ్యే విధంగా చూడాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును విజ్ఞప్తి చేశారు. 116 కోట్లతో 38 కిలోమీటర్ల పైప్ లైన్ ని తీసుకువచ్చిన ఘనత ప్రత్తిపాటి పుల్లారావుకే దక్కుతుంది కౌన్సిలర్ కునల ప్రమీల చిలకలూరిపేట పురపాలక సంఘంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో జరిగిన మీడియా సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ కునల ప్రమీల మాట్లాడుతూ, చిలకలూరిపేట ప్రజల దాహార్తిని తీర్చడంలో మాజీ మంత్రి, ప్రస్తుత శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చూపిన నిబద్ధతను ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ?116 కోట్లతో 38 కిలోమీటర్ల పైప్‌లైన్‌తో శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత ప్రత్తిపాటి పుల్లారావుకే దక్కుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో కూడా చిలకలూరిపేట అభివృద్ధిలో పుల్లారావు ప్రముఖ పాత్ర పోషించారని, ఆయన నాయకత్వంలో పట్టణం అభివృద్ధి పథంలో వేగంగా పయనించిందని ప్రమీల పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే నాయకుడిని ఎన్నుకోవడం ప్రజలకు అదృష్టమని ఆమె అన్నారు. చిలకలూరిపేట ప్రజల దాహార్తిని తీర్చడంలో ప్రత్తిపాటి పుల్లారావు చేసిన కృషికి మున్సిపల్ కౌన్సిలర్ ప్రమీల ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్యశాఖ ద్వారా 10 కోట్ల రూపాయలు అభివృద్ధికి మంజూరు చేయించిన ఘనత ప్రతిపాటిదే పదో వార్డ్ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి చిలకలూరిపేటలో 100 పడకల ఆసుపత్రిని తీసుకురావడంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కీలక పాత్ర పోషించారని పదవ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన అభివృద్ధిని ఆ దిశగా అడుగులు వేసే నాయకుడు ప్రత్తిపాటి అని కొనియాడారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిని పట్టించుకోలేదని, కరోనా సమయంలో కేవలం వినియోగించుకొని ఆ తర్వాత డస్ట్‌బిన్‌లా పక్కన పడేశారని మౌలాలి ఆరోపించారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆసుపత్రిని పదిసార్లు సందర్శించి, అవసరమైన సదుపాయాలను గుర్తించారని తెలిపారు. ఆరోగ్య శాఖ నుండి రూ. 10 కోట్లు తీసుకొచ్చి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు.ప్రత్తిపాటి పుల్లారావు చేసిన ఈ కృషికి చిలకలూరిపేట ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని పదవ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ లక్ష్మీ తిరుమల, కౌన్సిలర్ జంగా సుజాత, పార్టీలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు సదుపాయాలు కల్పిస్తాం ఆత్మకూర్ డిపో మేనేజర్ వినయ్ కుమార్ హామీ



సుండుపెంట.గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్. సందర్శించిన ఆత్మకూరు డిపో మేనేజర్ ని కలిసిన TUCI.TDP. AYF నాయకులు

**సున్నిపెంట,జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా. సుండిపెంట గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ సందర్శించినఆత్మకూరు డిపో మేనేజర్.వినయ్ కుమార్. సందర్శించారు.అధికారులను కలిసిన వారిలో %ఖజ×%,జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం., తెలుగుదేశం పార్టీ ., మండల కార్యదర్శి నాగేళ్ల సురేష్. అబ్బి రెడ్డి,డిపో మేనేజర్ కలిసి. కొన్ని కొన్ని డిపోల బస్సులు దోర్నాలో ప్యాసింజర్ ఎక్కించుకోవట్లేదని సుండి పెంట పోవని. కొంతమందిని బస్సులో ఎక్కించుకున్నప్పటికీ శ్రీశైలం ముఖద్వారం దగ్గర దించేసి డైరెక్ట్ గా వెళ్తున్నాయని. ఆయనకు వివరించడం జరిగింది స్పందించిన ఆయన ఆయా డిపో మేనేజర్లతో మాట్లాడి కొన్ని రోజులు ముఖద్వారం దగ్గర కొంతమందిని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు ఆత్మకూరు సుండిపెంట లో హాల్ట్ బస్సును రెండోది ఏర్పాటు చేయాలని అడగగా పై అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేసేలా చూస్తానని. తెలిపారు సుండి పెంట బస్టాండ్ ప్రయాణికులకు బస్టాండ్ లో సదుపాయాలు లేవని ప్రధానంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు వివరించగా. కొన్ని టేబుల్ లను ఫ్యాన్లన్ ఏర్పాటు చేస్తామని ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడతామని. ఒక కంట్రోలరు ఇక్కడ నియమించేందుకు ఏర్పాట్లు చేస్తామని. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు ఆయనతోపాటు ఆత్మకూరు డిపోఅధికారులు. శర్మ.బ్రహ్మారెడ్డి,మహేష్.వారిని కలిసిన విన్నవించారు విన్నవించిన వారిలో . తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేల్ల సురేష్ గాదం మల్లేష్. నరసింహారెడ్డి, అబ్బి రెడ్డి, కాంత్,.%ఖజ×% వై శీను పి మల్లికార్జున ఏవైఎఫ్ నాయకులు మహేష్ ప్రవీణ్ కుమార్,ఏఎస్ఎల్ ఎస్.కె బాజీ. తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని

ఎల్లారెడ్డి డి.ఎస్.పి, శ్రీనివాసరావు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు మరియు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో ఎస్సై ఎల్లారెడ్డి మరియు సీఐ ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## మడికిలో లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించండి.

ప్రజా దర్బారులో ఎమ్మెల్యేకు వినతి.



**ఆలమూరు,జూన్ 6(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం మడికి, చిలకలపాడు గ్రామాలలో లోవోల్టేజ్ సమస్యల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చిలకలపాడుకు చెందిన టిడిపి నాయకులు పెనుమాక నరేష్ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లారు. రావులపాలెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నరేష్ ఎమ్మెల్యేకు ఈ లోవోల్టేజ్ సమస్యపై ఫిర్యాదు చేశారు. మడికి గ్రామపంచాయతీ పరిధిలో చాలా చోట్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ వేయాల్సి ఉందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. దీంతో తరచూ విద్యుత్ లు సమస్య తలెత్తుతున్నాయని ఈ వేసవిలో ఫ్యాన్లు కూడా సరిగా తిరగక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఏడిఇ కి ఫోన్ చేసి ఆ ప్రాంతంలోని విద్యుత్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

## 89 జీవో విడుదల పై హర్షం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 89 జీవో విడుదలపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16సం౹౹ఎరాల కళ నిన్న నేరవెరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డీ , మంత్రి సీతక్క ,చేర్మన్ వీరయ్య లకు దివ్వాంగుల సమాజం తరపున అభినందన దాన్యావాధాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. జివో 89 ప్రకారం 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు విద్యార్హతతో సంబంధం లేకుండా ఉపకారాలు, పరికారాలు పంపిణీ చేయాలని జివో 89 విడుదల చేయడం పై దివ్యాంగుల వ్యక్తిగత జీవితం ఎంతో మేలు చేస్తుందని ఎవరిపై ఆధారపడకుండా జీవనొపాది పోందే అవకాశాలు కనిపిస్తాయని ధిమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సబ్ కమిటీ వైస్ చైర్మన్ నితీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాడి నర్సింలు పాల్గొన్నారు.

## తప్పించుకు తిరుగుతున్న నేరస్థుడు అరెస్ట్

24 నాన్ బెయిలేబుల్ కేసుల్లో నేరస్తుడు..






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కామారెడ్డి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న వడ్డెర కులానికి చెందిన బబ్లు బాలాజీ గైక్వాడ్ నాందేడ్ జిల్లా, దేగ్లూరు తాలూకా, ఖానాపూర్ గ్రామానికి చెందిన అలియాస్ ధన్లబాబు (47) నేరాలు చేస్తూ 24 నాన్ బెయిలబుల్ కేసుల్లో నిందితుడు, ఇతని కోసం గత కొన్ని సంవత్సరాలుగా పోలీసులు జల్లెడ పట్టి వెతుకుతున్న దొరకలేదు. నిజామాబాద్ జిల్లా పరిసర ప్రాంతాల్లో నేరాలు చేయడానికి తిరుగుతున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు సమాచారం అందింది. వెంటనే సిసిఎస్ పోలీసులకు రంగంలోకి దించారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నేరస్థుడిని అరెస్టు చేయడంతో సాయి చైతన్య వ్యూహం ఫలించింది. పట్టుకున్న నేరస్తుడిని కామారెడ్డి పోలీసులకు అప్పగించారు. నేరస్తుడిని పట్టుకోవడంలో సఫలీకృతులైన సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి, సీఐ సురేష్, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.

## విధులకు గైర్హాజరు, మద్యం సేవించి వాహనం నడిపినందులకు గాను నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీ యస్. రాకేశ్ గౌడ్ పై సస్పెషన్ వేటు

బాధ్యతారాహిత్య ప్రవర్తన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదు

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వెల్లడి




**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** బాధ్యతారాహిత్య ప్రవర్తన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ యస్. రాకేశ్ గౌడ్ గురువారం ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం ఆదేవిధముగా మద్యం సేవించి ప్రయాణించడంతో తాడ్వాయి పోలీసు స్టేషన్ పరిదిలో వాహనం ప్రమాదానికి గురవడముతో చెక్ చేయగా శ్వాస పరీక్షలో అధిక మద్యం స్థాయి నిర్ధారణ కావడం జరిగింది. పోలీస్ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన రాకేశ్ గౌడ్ పై సంబంధిత పోలీసు స్టేషన్ యస్ఐ నివేదిక పంపడం జరిగింది. ఈ నివేదిక ఆధారంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ యస్. రాకేశ్ గౌడ్, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఉంది. పోలీస్ ప్రవర్తన నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తించిన, ఉల్లంఘించిన వారిపై శాఖపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా చర్యలు చేసిన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదు అని హెచ్చరించారు.

## దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న 79 మంది హోంగార్డులకు కౌన్సిలింగ్ ద్వారా పారదర్శక బదిలీలు

– ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

– జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** జిల్లాపోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుక్రవారం కామారెడ్డి జిల్లాలో మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఒకే పోలీస్ స్టేషన్ లేదా వివిధ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు బదిలీలు చేశారు. సంబంధిత హోంగార్డుల విల్లింగ్ స్టేషన్లు, వారి సీనియారిటీని, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, కౌన్సిలింగ్ పద్ధతిలో పారదర్శకంగా బదిలీలు నిర్వహించినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, నిజాయితీ ఉండాలని స్పష్టం చేశారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా, స్వయంగా ఆఫీసులో వచ్చి తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక్కరి తప్పు మొత్తం శాఖపై ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు. అందువల్ల హోంగార్డులు జాగ్రత్తగా, నీతి, నిజాయితీతో విధులు నిర్వహించి, ప్రజలకు మంచి సేవలు అందించాలని పేర్కొన్నారు. హోంగార్డులను ఎంప్టీ సెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్ వంటి విభాగాల్లో నియమించామని, వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు. తమ కొత్త నియామక ప్రాంతాల్లో హోంగార్డులు మరింత నిబద్ధతతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, ఆర్ఐ లు నవీన్ కుమార్, కృష్ణ , హోంగార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల పురస్కారాలు

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల రూరల్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులతో అభినందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుండి పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల పంపిణీపై పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఏపిసి ప్రేమాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 9వ తేదీన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులతో అభినందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 180 మంది, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో సాధించిన 35 మంది విద్యార్థులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులకు కూడా ఆహ్వానించాలన్నారు. కార్యక్రమ నిర్వహణకు సూచించిన లేఔట్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అంతకుముందు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులతో జూన్ 9వ తేదీన అభినందించేందుకు ఉత్తర్వులు జారీ చేశామని ఈ మేరకు ఏర్పాటు చేసుకోవలసిందిగా సూచించారు. ఇందుకోసం మండల స్థాయిలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని, జిల్లా స్థాయిలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అదే విధంగా విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్, 20 వేల నగదుతో సత్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక ప్రాంగణంలో డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్, అచీవర్స్ వాల్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఘన స్వాగతం, ఘన నివాళులు..





నంద్యాల జిల్లాలో అవయవ దానం చేసిన మొట్టమొదటి మహిళ సుజాత పార్థివ దేహానికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం, ఘన నివాళులు

**నంద్యాల రూరల్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని సహకరించి, నివాళు లర్పించిన జిల్లా అధికారులులి రెడ్ క్రాస్ విజ్ఞప్తి మేరకు జిల్లా ఎస్పీ అవయవ దాత సుజాత పార్టీవదేహానికి నంద్యాల నుండి స్వగ్రామం వరకు పోలీస్ ప్రోటోకాల్ వాహనాలను ఏర్పాటు చేసి పోలీస్ శాఖ తరపున ఘన నివాళులర్పించారు స్వచ్ఛందంగా పాల్గొని నివాళులు అర్పించిన అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజలు నంద్యాల మండలంలోని గుంతనాల గ్రామానికి చెందిన బోప్ప నాగేంద్ర గౌడ్ కుమార్తె సుజాత గోస్పాడు మండలం తేల్లపూరి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సుజాత గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై నంద్యాలలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కు గురయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు నాగేంద్ర గౌడ్, శేషమ్మ, సోదరి, సోదరుడు విజయలక్ష్మి, నాగ సునీల్, రవి తదితరులు సుజాత కోరిక మేరకు అవయవ దానం చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ నంద్యాల రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరిని సంప్రదించగా మెరుగైన సౌకర్యాల కోసం కర్నూలుకు పంపడం జరిగింది. శుక్రవారం ఉదయం కర్నూలు రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి సహకారంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జీవన్ దాన్ ట్రస్ట్ వారి సూచన మేరకు కిమ్స్ హాస్పిటల్ లో సుజాత గారి దేహం నుండి రెండు కళ్ళు, రెండు కిడ్నీలు, గుండె, రెండు ఊపిరితిత్తులు సేకరించి అవసరమైన 6 మంది జీవితాలలో వెలుగులు నింపారు. పార్థివ దేహము కర్నూలు నుండి నంద్యాల బొమ్మలసత్రము చేరుకున్న వెంటనే పూలవర్షం కురిపించారు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు పలు సంఘాల నాయకులు నివాళులర్పించారు. పోలీస్ వాహనాలతో, ప్రోటోకాల్ వాహనాలతో స్వగ్రామము గుంతనాలకు పార్థివదేహాన్ని చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శివారెడ్డి, ఆర్డిఓ విశ్వనాథ్, జిల్లా డిఎస్పి మంద జావలి ఐపీఎస్, మంత్రి ఫరూక్ గారి కుమారుడు %చీఎం% ఫయాజ్, నంద్యాల అర్బన్, రూరల్ తాసిల్దారులు ప్రియదర్శిని, శ్రీనివాసులు, మూడో పట్టణ సీఐ కంబగిరి రాముడు, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు నాగేశ్వర్రెడ్డి, మండల నాయకులు సోహెల్, మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా, స్కూల్ సిబ్బంది విద్యార్థులు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ గారి సహకారంతో జిల్లాలో మొట్టమొదట అవయవదానం చేసిన సుజాత గారికి ఘన నివాళులు అర్పించడానికి జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు,మీడియా వారు అద్భుతంగా సహకరించిందని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అవయవదానానికి సహకరించిన సుజాత కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సుజాత సోదరి విజయ మాట్లాడుతూ అవయదానం చేయాలని మా ఆకాంక్షను మా చెల్లి కోరికను రెడ్ క్రాస్ వారు అద్భుతంగా సహకరించి విజయవంతం చేశారని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేయండి






జిల్లా కెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణాల పనులను జూన్ 12వ తేదిలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీలపై పిఎంశ్రీ స్కూల్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఎఈలు, సెక్టోరల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, ఎస్ఎస్ఎ ఈఈ శ్రీనివాసులు, డిఈ నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణ పనులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జూన్ 12వ తేదిలోపు పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలల్లో పనులు పూర్తి అయిన నిర్మాణాలకు సంబంధించి సంబంధిత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పనులు సంతృప్తికరంగా ఉన్నట్టు ధృవీకరించాలన్నారు. అలాగే పూర్తయిన నిర్మాణాలపై ఇంజనీర్లు నాణ్యతకు సంబంధించిన సర్టిఫికేట్ ఇవ్వడంతో పాటు సంబంధిత బిల్లులను ఎం బుక్ లో నమోదు చేసి అప్లోడ్ చేయడం ద్వారా నిధులు విడుదలవుతాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే టాయిలెట్స్ ముందుగా పూర్తి చేసి వాటికి వాటికి ట్యాప్ కనెక్షన్లు బిగించి రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించాలన్నారు. నిర్మాణ పనులను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలన్నారు. అదే విధంగా మోడల్ స్కూల్స్ లో ఏర్పాటు చేసిన సోలార్ ఫలకలను గ్రిడ్ కు అనుసంధించాల్సిన పాఠశాలలు ఎన్ని ఉన్నాయనే సంబంధిత వివరాల నివేదికను ఇవ్వాలని ఎపిసిని కలెక్టర్ ఆదేశించారు.

# భైకు ప్రమాదంలో ఒకరు మృతి ఒకరికి గాయాలు..






**వెల్దుర్తి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో నక్కల తిప్పే దగ్గర బైకు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెంది మరొకరికి గాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో అనంతపూర్ టౌన్ కు చెందిన రాసినేని కనకదుర్గ మరియు వైష్ణవి ఇద్దరూ కలిసి మోటార్ సైకిల్ పై వెలుగోడు మండలం రేగడ గూడూరులో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట నిమిత్తం వెళు తుండగా తమ మోటార్ సైకిల్ అదుపుతప్పి కిందపడినారు మోటర్ సైకిల్ నడుపుతున్న వైష్ణవి వయసు 33 సంవత్సరములు అను ఈమె అక్కడికక్కడే చనిపోయినది . రాసినేని కనకదుర్గ ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మార్గదర్శి - బంగారు కుటుంబం (P4-Policy కింద పర్వతారోహకుడు సురేష్ కి ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ఆర్థిక చేయూత

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు జూన్ 06 (అఖండ భూమి న్యూస్): మార్గదర్శి - బంగారు కుటుంబం (%P4-Policy%) కింద పర్వతారోహకుడు సురేష్ కి ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారి ద్వారా రూ. 4 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందించారు. శుక్రవారం కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలానికి చెందిన సురేష్ బాబు అనే పర్వతారోహకుడికి మార్గదర్శి - బంగారు కుటుంబం (%ూ4-ూశీశ్రీఱషవ%) కింద ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారు అందించిన రూ.4 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ అందచేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి 4 పాలసీ కింద రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శి - బంగారు కుటుంబం ద్వారా పేదలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.. ఇందులో భాగంగా పర్వతారోహకుడు జి. సురేష్ బాబు కు ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజా మహేంద్రనాథ్, ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ప్రతినిధులు లక్ష్మీకాంత్, శ్రీధర్, సి.పి.ఓ హిమ ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దగ్గు వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారా.. అయితే ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..!

ఎ సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. అయితే జలుబు, జ్వరం తగ్గుతాయి కానీ దగ్గు మాత్రం అలాగే ఉంటుంది. ముఖ్యంగా జలుబు తగ్గే దశలో దగ్గు విపరీతంగా వస్తుంది. కొందరికి జలుబు లేకపోయినా విపరీతంగా దగ్గు మాత్రం ఉంటుంది. ఇది తీవ్ర ఇబ్బందిని కలగజేస్తుంది. అయితే దగ్గు నుంచి బయట పడాలంటే చాలా మంది మెడిసిన్‌ను తెచ్చి వేసుకుంటారు. దగ్గు సిరప్ తాగుతారు. కానీ ఆ అవసరం లేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు, దగ్గు వెంటనే తగ్గిపోతుంది. అలాగే ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇక దగ్గు తగ్గేందుకు పాటించాల్సిన ఆ ఇంటి చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**తేనె..**

దగ్గును సహజసిద్ధంగా తగ్గించడంలో తేనె అద్భుతంగా పనిచేస్తుంది. తేనె సహజసిద్ధమైన డిమల్సెంట్‌గా పనిచేస్తుంది. గొంతులో ఏర్పడే గరగరను తగ్గిస్తుంది. దీంతో దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. తేనెలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తేనెను వాడడం వల్ల దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చని తేలింది. ఇక తేనెను ఎలా వాడాలంటే.. 1 లేదా 2 టీస్పూన్ల తేనెను నేరుగా అలాగే తినాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. ఈ విధంగా తేనెను తీసుకుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు నీటిని గొంతులో పోసుకుని పుక్కిలిస్తున్నా కూడా గొంతులో ఏర్పడే గరగర, దగ్గు, నొప్పి తగ్గుతాయి. అందుకు ఏం చేయాలంటే పావు టీస్పూన్ నుంచి అర టీస్పూన్ ఉప్పును 200 ఎంఎల్ గోరు వెచ్చని నీటిలో బాగా కలపాలి. ఈ నీళ్లను గొంతులో పోసుకుని 30 సెకన్ల పాటు పుక్కిలించాలి. తరువాత ఉమ్మేయాలి. ఇలా రోజుకు 3 లేదా 4 సార్లు చేస్తున్నా కూడా దగ్గు తగ్గిపోతుంది.

హెర్బల్ టీ..

దగ్గు సమస్య ఉన్నవారు ద్రవాలను అధికంగా తీసుకోవాలి. దీని వల్ల కఫం కరిగి బయటకు వస్తుంది. దగ్గు తగ్గిపోతుంది. గోర వెచ్చని నీళ్లు, సూప్, గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి, పుదీనా టీ వంటివి తాగాలి. అయితే దగ్గు ఉన్నవారు కెఫీన్ ఉండే టీ, కాఫీలను కొద్ది రోజుల పాటు తాగడం మానేస్తే మంచిది. బదులుగా హెర్బల్ టీ లేదా గ్రీన్ ఈ వంటివి సేవించాలి. కొందరు మద్యం సేవిస్తే దగ్గు, జలుబు తగ్గిపోతాయని భావిస్తారు. కానీ ఇందులో నిజం లేదు. నిజానికి మద్యం సేవిస్తే శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. దీంతో గొంతు త్వరగా తడి ఆరిపోతుంది. అప్పుడు దగ్గు ఇంకా ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక దగ్గు ఉన్నవారు మద్యం సేవించకూడదు.

అల్లం..

దగ్గు తగ్గేందుకు అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి దగ్గును తగ్గేలా చేస్తాయి. చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి తాగుతుండాలి. లేదా నేరుగా ఒక టీస్పూన్ అల్లం రసం సేవించవచ్చు. రోజుకు 3 సార్లు ఇలా చేస్తుంటే ఫలితం ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమిలి తింటున్నా కూడా దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. అతి మధురం చూర్ణం కూడా దగ్గును తగ్గించేందుకు అద్భుతంగానే పనిచేస్తుంది. దీన్ని గోరు వెచ్చని నీటిలో కలిపి తాగితే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే 2 వారాలకన్నా ఎక్కువగా దగ్గు ఉన్నా తరచూ కఫం పడుతున్నా కచ్చి

## ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూల్ కార్పొరేషన్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్ఓ ప్రభుత్వం తరపున ఉంటారని, రాజకీయ పార్టీల తరపున బిఎల్ఏ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటర్‌గా నమోదు ను చేయించాలని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటర్ నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. ఆన్ లైన్ ఓటర్ నమోదుకు సంబంధిత ఓటర్ ఫోన్ నెంబర్ కు వన్ టైం పాస్వర్డ్ వస్తుందని, దాని ద్వారా ఓటర్ నమోదు జరుగుతుందని తెలియజేశారు. ఫాం 6, 7, 8 నమోదుకు సైతం రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి ఉంచుకుని సహకరించాలని కమిషనర్ కోరారు. ప్రతి నెలా ఈ సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ డబ్లూ.ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల టౌన్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి సోమశివారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో %Apollo Pharmacy, Talnt worx Technologies Pvt Ltd, Quess Corp Ltd, Sujala pipes, Vodafone Idea, All Dixon Technologies India Pvt Ltd, Axis Bank, Shirdi Sai Electrical Pvt Ltd, Aurobindo Pharmacy and Mobis India Module (KIA%)#î+దిన 10 ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, %B.Tech ,B/D/M.Pharmacy% మరియు పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు పాల్గొనేందుకు అర్హులన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇతర వివారాలకు 7673902328, 9154830286 నెంబర్లకు లేదా %naipunyam.ap.gov.in% సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్



**కర్నూలు ప్రతినిధి జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఉన్న ముస్లిం సోదరులకు,వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల ఆరాధ్య గ్రంథం దివ్య ఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి మానవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్ అని, ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ దాన గుణానికి, త్యాగానికి ప్రతీక అని వారు తెలిపారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు కొంత పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదు అనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందన్నారు..ముస్లింలు అతి పవిత్రంగా భావించే హజ్ యాత్ర కూడా ప్రారంభం అయ్యే ఈ శుభ దినాలలో ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. ముస్లిం సోదరులు అందరూ వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు కలెక్టరేట్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్):** ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అని, ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని, ఈ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.%ఎ% జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుందన్నారు.. ఈ సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కలెక్టర్ ఆకాక్షించాడిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు రూరల్ జూన్ 06 (అఖండ భూమి న్యూస్): డిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6 నుండి 30 వ తేదీ వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.. అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టంగా బందోబస్తును ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.. జిల్లాకు సంబంధించి మొత్తం 17 సెంటర్ లలో డిఎస్‌సి పరీక్షలు జరుగుతున్నాయని, మొత్తం 55 వేల 177 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు అవుతున్నారని కలెక్టర్ తెలిపారు.. జిల్లా కలెక్టర్ వెంట డిఈఓ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు.


అఖండ భూమి
శనివారం 07-06-2025



## వింక్ బ్యూటీ హిట్ వైబ్ క్యాచ్ చేస్తుందా..?

మలయాళ పరిశ్రమ నుంచి వచ్చే భామలకు మిగతా సౌత్ భాషల్లో మంచి డిమాండ్ ఉంటుంది.మలయాళ పరిశ్రమ నుంచి వచ్చే భామలకు మిగతా సౌత్ భాషల్లో మంచి డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా అక్కడ భామలు అభినయానికి ప్రాధాన్యత ఇచ్చే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తూ ఉంటారు. అందుకే అక్కడ ఏదైనా హీరోయిన్ క్లిక్ అయితే చాలు వెంటనే తెలుగు, తమిళ భాషల్లో ఛాన్స్ లు ఇస్తుంటారు. అలా మలయాళం నుంచి వచ్చిన ఎంతోమంది హీరోయిన్స్ తెలుగు, తమిళ్ లో సక్సెస్ ఫుల్ హీరోయిన్స్ గా రాణించారు. ఐతే అందరికీ అలాంటి బజ్ వస్తుందని చెప్పడం కష్టం. ముఖ్యంగా పాపులారిటీ వచ్చినా కథల ఎంపికల వల్ల ఆ క్రేజ్ తెచ్చుకోవడంలో వెనుకబడతారు.అలాంటి వారిలో చెప్పుకుంటే ముందు వరుసలో ఉంటుంది వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ సినిమా టీజర్ తో నేషన్ మొత్తాన్ని తన కన్నుగీటి మాయలో పడేసింది అమ్మడు. ఆ సినిమా రిలీజ్ టైం లో ప్రియా క్రేజ్ ఒక రేంజ్ లో ఉంది. ఐతే సినిమాలో ఆమె సైడ్ హీరోయిన్ అవ్వడం అంచనాలను అందుకునేలా సినిమా లేకపోవడం వల్ల నిరాశపరిచింది. ఐతే ఆ క్రేజ్ తో తెలుగు ఆఫర్లు వచ్చినా అమ్మడు అప్పుడు కాదనేసింది. స్టార్ ఛాన్స్ ల కోసం ఎదురుచూసి వచ్చిన ఒకటి అర అవకాశాలు కాదనుకుంది. కట్ చేస్తే తెలుగు పరిశ్రమ అమ్మడికి లైట్ తీసుకుంది. ఆ తర్వాత మళ్లీ కొన్ని ఆఫర్లు రాగా వాటిని ఓకే చేసింది. నితిన్, తేజా సజ్జ లాంటి వారితో సినిమాలు చేసిన ప్రియా ప్రకాష్ ఆ సినిమాతో ఇంపాక్ట్ క్రియేట్ చేయలేకపోయింది. ఫైనల్ గా తెలుగులో ఆశించిన బ్రేక్ రాబట్టలేదు సరికదా అసలు ఆమెను పట్టించుకోలేదు. ఐతే ఇదే క్రమంలో తమిళ్ లో ప్రయత్నాలు చేస్తుంది అమ్మడు. రీసెంట్ గా అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో ఆమె స్పెషల్ క్యామియో ఆడియన్స్ ని అలరించింది. ఇక రీమిక్స్ సాంగ్ కి డ్యాన్స్ చేసి అలరించింది అమ్మడు. ఆ సినిమా కూడా అజిత్ ఫ్యాన్స్ ని అలరించింది. సో హిట్ వైబ్ ని క్యాచ్ చేస్తూ అమ్మడు మరికొన్ని అవకాశాలు అందుకుంటుందా లేదా అన్నది చూడాలి. ప్రియా ప్రకాష్ వారియర్ సినిమా ఆఫర్లు ఎలా ఉన్నా అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం గ్లామర్ షోతో అదరగొట్టేస్తుంది. కెరీర్ లో ఒక మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న అమ్మడు ప్రయత్నాలు మాత్రం ఆపట్లేదు. మరి అమ్మడికి అలాంటి ఛాన్స్ ఎవరిస్తారన్నది చూడాలి.

## అందుకే అతడు ఎక్స్‌ప్లోజివ్ డైరెక్టర్ అయ్యాడు



పేలడానికి సిద్ధంగా ఉన్న ల్యాండ్ మైన్ లాంటోడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. అతడు ఏదైనా నిర్ణయం తీసుకుంటే దాని ప్రభావం అంతే ఎక్స్ ప్లోజివ్ గా ఉంటుంది. కెరీర్ లో అర్జున్ రెడ్డి లాంటి ఒక రగ్గ్ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వైద్యుడి పాత్రను ఎంపిక చేయడంలోనే సందీప్ వంగా చాతుర్యం బయటపడింది. తండ్రితో ఘర్షణ పడే యువకుడిని హీరోగా చూపించి %-%యానిమల్%-%ని పాన్ ఇండియా లెవల్లో బంపర్ హిట్ గా మలిచాడు. ఇది కూడా సందీప్ వంగా గట్స్ ని ఆవిష్కరించింది.ఆసక్తికరంగా తన కథానాయికల ఎంపిక విషయంలోను అతడు అలానే ఆలోచిస్తున్నాడు. ఇప్పుడు దీపిక పదుకొనే స్థానంలో త్రిప్తి దిమ్రీ లాంటి ఒక రైజింగ్ బ్యూటీని %-%స్పిరిట్%-% కోసం ఎంపిక చేయడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. అది కూడా ప్రభాస్ లాంటి అగ్ర కథానాయకుడి సరసన త్రిప్తి దిమ్రీకి అవకాశం రావడం అనేది షాక్ కి గురి చేసింది. ప్రభాస్ స్టార్ డమ్ కి ఈ బ్యూటీ సరితూగుతుందా? అనే సందేహం కూడా వ్యక్తమైంది. అయితే సందీప్ వంగా స్టార్లను తయారు చేయగల నిపుణుడు. అతడు మాత్రమే త్రిప్తిలో ట్యాలెంట్ ని తెలివిగా సరైన టైమింగ్ తో బయటికి తీయగలిగాడు. ఈరోజు త్రిప్తి దేశంలోని అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఎదగడానికి అతడే కారణం.ఇప్పుడు ప్రభాస్ సరసన అవకాశం అందుకుంది కాబట్టి త్రిప్తి స్టార్ డమ్ ని మరో స్థాయికి చేర్చడం గ్యారెంటీ. సందీప్ తన హీరోలనే కాదు, హీరోయిన్లను కూడా ఎంతో ఇంటెన్సివ్ గా ఆవిష్కరిస్తాడు. %-%స్పిరిట్%-%లో కథానాయికకు కూడా నటించేందుకు ఆస్కారం ఉంటుందని సమాచారం. కాబట్టి త్రిప్తీ జాక్ పాట్ కొట్టిందనే భావించాలి.దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇంటెన్సిటీ ఉన్న వ్యక్తి. వేగంగా నిర్ణయాలు తీసుకునే విషయంలో ఆయన ధైర్యం, విస్ఫోటక స్వభావం ఆశ్చర్యపరుస్తుంది. అర్జున్ రెడ్డితో షాలినీ పాండేకు లైఫ్ నిచ్చాడు. కబీర్ సింగ్ తో కియరా అద్వాణీ రేంజును, యానిమల్ తో రష్మిక రేంజును కూడా పెంచాడు. ఇప్పుడు త్రిప్తి దిమ్రీ వంతు. అతడు తన కథానాయికలకు అద్భుతమైన పాత్రల్ని ఆఫర్ చేస్తూ వారి కెరీర్ ఎదుగుదలకు సహకరిస్తున్నాడు. ఇలాంటి దర్శకుడు పరిశ్రమలో చాలా అరుదు. అయితే సందీప్ వంగాతో యానిమల్ లో పని చేసే అవకాశాన్ని కోల్పోయానని పరిణీతి చోప్రా చాలా మదన పడింది. ఈసారి %-%స్పిరిట్%-%లో పారీకి అవకాశం కల్పిస్తాడని అంతా భావించారు. కానీ పారీ బ్యాడ్ లక్. ఆ అవకాశం త్రిప్తికి దక్కింది.

## సీక్వెల్ తో భారీ టార్గెట్ పెట్టుకున్న స్టార్..!

ఏ భాషలో వచ్చిన సినిమా అయినా సరే సీక్వెల్ అనౌన్స్ మెంట్ చేస్తే చాలు అంచనాలు తారాస్థాయిలో ఉంటాయి.ఏ భాషలో వచ్చిన సినిమా అయినా సరే సీక్వెల్ అనౌన్స్ మెంట్ చేస్తే చాలు అంచనాలు తారాస్థాయిలో ఉంటాయి. కొన్ని సినిమాలు సీక్వెల్ ముందే ప్లాన్ చేసుకుని తీస్తుంటారు. కానీ కొన్ని కథలు మాత్రం అలా కాకుండా ఒక కథకు ముగింపు ఇచ్చేసి దానికి సీక్వెల్ గా మరో కొత్త కథ మొదలు పెడతారు. హిట్ సీరీస్ లు ఇలాంటి అటెంప్ట్ లతోనే వరుస సక్సెస్ లు అందుకుంటున్నాయి. కథని కొనసాగిస్తూ రెండు మూడు భాగాలు తీయడం ఒక లెక్క అయితే. ఒక కథ అందులోని పాత్రలు ఆడియన్స్ కి నచ్చినప్పుడు అదే క్యారెక్టరైజేషన్ తో మరో కొత్త కథతో రావడం మరో పద్ధతి. ఇలాంటి ప్రయత్నాలు కోలీవుడ్ లో కూడా జరుగుతున్నాయి. ముఖ్యంగా 2022 లో వచ్చిన సర్దార్ సినిమా సూపర్ హిట్ కాగా ఆ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ ని తీస్తున్నారు. కార్తి హీరోగా పి.ఎస్ మిత్రన్ డైరెక్షన్ లో తెరకెక్కిన సర్దార్ తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా సూపర్ సక్సెస్ అయ్యింది. కార్తి స్టోరీ సెలక్షన్ పి.ఎస్ మిత్రన్ కథ కన్విక్షన్ అంతా కూడా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేశాయి. సర్దార్ సినిమా సక్సెస్ అవ్వడంతో ఆ సినిమా సీక్వెల్ ప్రకటించారు.సర్దార్ 2 ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. ఐతే సర్దార్ 1 అయితే ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చింది కాబట్టి ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తూ సక్సెస్ అందుకుంది. ఐతే సర్దార్ 2 మీద ఎలా లేదన్నా భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పుడు ఈ సినిమా ఆ అంచనాలకు తగినట్టు ఉండాలి. ఐతే హీరో కార్తీ మాత్రం సర్దార్ 2 తో భారీ టార్గెట్ ని పెట్టుకున్నాడని తెలుస్తుంది. ఈమధ్యనే హిట్ 3 లో క్యామియో ఇచ్చి సర్ ప్రైజ్ చేసిన కార్తి హిట్ 4 కి సైన్ చేశాడని తెలుస్తుంది. రాబోతున్న సర్దార్ 2 తమిళ్ లోనే కాదు తెలుగు లో కూడా భారీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారట. తప్పకుండా కార్తి పి.ఎస్ మిత్రన్ కాంబో లో వస్తున్న ఈ సర్దార్ 2 మరో సెన్సేషన్ సృష్టించాలని కోరుతున్నారు. కార్తి సర్దార్ 2 ని అసలైతే మే 30న రిలీజ్ చేయాలని అనుకున్నారు కానీ సినిమా ఇంకా పూర్తి అవ్వకపోవడంతో రిలీజ్ వాయిదా వేశారు. సినిమా రిలీజ్ ఎప్పుడన్నది త్వరలో తెలుస్తుంది.



## వెంకటేశ్ - త్రివిక్రమ్.. స్టార్ట్ అయ్యేది ఎప్పుడంటే..?



సంక్రాంతికి వస్తున్నాం.. సినిమాతో మొదటిసారి 300 కోట్ల మార్క్ ను టచ్ చేసిన విక్టరీ వెంకటేష్ మంచి జోష్ లో ఉన్నాడు. ఇక తదుపరి సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ స్థాయిలో ఓ సీనియర్ హీరోగా నిలిచిన వెంకీ.. తన తర్వాతి ప్రాజెక్ట్ ఏ డైరెక్టర్‌తో ఉంటుందా? ఎలాంటి కథను ఎంచుకుంటారా? అన్నదానిపై ఇప్పటికే పలుచోట్ల చర్చలు ప్రారంభమయ్యాయి. తాజా సమాచారం ప్రకారం వెంకటేశ్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ భారీ సినిమా సెట్స్‌పైకి వెళ్లబోతుందట. జూన్ 6న అధికారికంగా ప్రాజెక్ట్‌ని అనౌన్స్ చేసే అవకాశం ఉందన్న బజ్ టాలీవుడ్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఇప్పటికే స్క్రిప్ట్ పని దాదాపు పూర్తవ్వగా.. త్రివిక్రమ్ శైలిలో ఉండే వినోదాత్మకంగా, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన కథగా రూపొందుతున్నదట. అయితే దర్శకుడు, హీరో పర్సనల్ సర్కిల్‌లో మాత్రం ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ కాంబినేషన్‌లో మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. హీరోయిన్‌గా రుక్మిణి వసంతను తీసుకోనున్నారన్న ప్రచారం. 'సప్త సాగరాలు' వంటి సినిమాలతో బోలెడంత గుర్తింపు తెచ్చుకున్న ఈ కన్నడ బ్యూటీ, వెంకటేశ్ సరసన తొలిసారి జతకట్టనున్నారన్న మాట టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేదు. ఇక త్రివిక్రమ్ ఇప్పటికే అల్లు అర్జున్‌తో ఓ పౌరాణిక సినిమాకి కమిట్ అయిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రాజెక్ట్ ఆలస్యంగా ప్రారంభం కావొచ్చని, అట్లీ సినిమా పూర్తయ్యేంతవరకూ గ్యాప్ ఉండే అవకాశం ఉన్నందున, త్రివిక్రమ్ వెంకటేశ్ సినిమాను ముందుగా సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్లు బజ్. కథ రెడీగా ఉండడంతో పాటు, వెంకటేశ్ డేట్లు కూడా ఖరారవుతుండడంతో ఈ సినిమాను త్వరగా పూర్తి చేయాలన్న ఆలోచనలో దర్శకుడు ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే త్రివిక్రమ్ వెంకటేశ్ కాంబోలో ఓ సినిమా వస్తుందన్న మాటతోనే ఫ్యాన్స్‌కి భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరిద్దరి కాంబినేషన్ ఓ మినిమం గ్యారంటీ హిట్ అని భావించే సినీ లవర్స్ ఇప్పుడు అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. జూన్ 6న అఫీషియల్ అప్‌డేట్ వస్తుందా లేదా అన్నది చూడాలి కానీ, ఫ్యామిలీ ఆడియన్స్ కోసం ఓ సాలిడ్ కంటెంట్‌తో సినిమా రానుందన్న విషయమైతే స్పష్టంగా తెలుస్తోంది.

## 400 కోట్ల ఆస్తులున్న మేటి కథానాయిక



తనదైన అందం, డ్యాన్సింగ్ సామర్థ్యం, అద్భుత నటప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఫాలోయింగ్ సంపాదించిన మేటి కథానాయిక మాధురి దీక్షిత్. కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో నటించిన మాధురి అకస్మాత్తుగా అభిమానుల హృదయాలను గాయపరుస్తూ, ప్రముఖ డాక్టర్ శ్రీరామ్ నీనేను పెళ్లాడి అమెరికాలో సెటిలయ్యారు. కానీ 2011లో తిరిగి వచ్చి సొంతంగా సినిమా నిర్మాణ సంస్థను స్థాపించి, నటిగాను రీఎంట్రీ ఇచ్చారు.అయితే మాధురి దీక్షిత్ తన సుదీర్ఘమైన కెరీర్ లో ఏ మేరకు ఆస్తులను సంపాదించారు? అన్నదానికి సమాధానం దొరికింది. మాధురి తన కాలంలో అత్యధిక పారితోషికం అందుకున్న మేటి కథానాయిక. తన సంపదల్ని పలు వ్యాపారాల్లోను తెలివిగా పెట్టుబడులు పెట్టారు. బాలీవుడ్ మీడియాల కథనాల ప్రకారం మాధురి దీక్షిత్ నికర ఆస్తుల విలువ 250 కోట్లు. ఆమె భర్త డాక్టర్ శ్రీరామ్ నీనే ఆస్తులు సుమారు 150 కోట్లు. ఈ రెండిటినీ కలుపుకుంటే 400 కోట్ల నికర ఆస్తులు వారి సొంతం.ఇక మాధురి దీక్షిత్ భర్త గురించి చెప్పాల్సి వస్తే.. అతడు గుండె శస్త్ర చికిత్స నిపుణుడు. అమెరికాలో విజయవంతమైన ఎంటర్ ప్రెన్యూర్. అతడు భారతదేశంలో డిజిటల్ హెల్త్‌కేర్ రంగంలో రాణిస్తున్నారు. పాత్‌ఫైండర్ హెల్త్ సైన్సెస్ కంపెనీని శ్రీరామ్ నీనే ప్రారంభించారు. ఇది మాత్రమే కాదు ఐఐటి- జోధ్‌పూర్ సలహా బోర్డులో కూడా ఒక సభ్యుడిగా ఉన్నారు.దాదాపు 70 పైగా చిత్రాల్లో నటించిన మాధురి దీక్షిత్ ఇటీవల భూల్ భులయా 3లో నటించింది. ఈ సినిమా దాదాపు 400కోట్లు వసూలు చేసింది. మాధురి దీక్షిత్ ప్రతి చిత్రానికి రూ. 4-5 కోట్లు వసూలు చేస్తుంది. పలు వాణిజ్య ప్రకటనల్లో నటిస్తూ భారీగానే ఆర్జిస్తోందని సమాచారం.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559